


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 273 | సోమవారం 12 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3


# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం సీట్లు..

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీలకు) తెలుగుదేశం పార్టీ తరపున 40 శాతం వరకు సీట్లు కేటాయించనున్నట్లు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఈ ఎన్నికల ఫలితాల ఆధారంగానే పార్టీ నాయకుల పనితీరును అంచనా వేస్తామని స్పష్టం చేశారు. టీడీపీ సీనియర్ నాయకులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో దాదాపు సగం ఉన్న బీసీల సంక్షేమం పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. రిజర్వేషన్లు అందకుండా అడ్డుకోవడానికి, ఎన్నికలను వాయిదా వేయడానికి వైసీపీ కోర్టు మెట్లెక్కిందని విమర్శించారు. వైసీపీ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపికలో గెలుపు అవకాశాలు, నిజాయతీ, సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మరోవైపు, విజయవాడలో జరగనున్న శరన్నవరాత్రి ఉత్సవాలు, అభివృద్ధి పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని, విజయవాడ ఉత్సవ్ 2.0ను ఘనంగా నిర్వహించాలని దేవాదాయ, పర్యాటక శాఖలను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. "అడవి తల్లి బాట" తొలి దశలో 1,976 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం పూర్తి కావడం పట్ల జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ ఒక ఉద్యమంలా సాగుతోందని చంద్రబాబు అన్నారు. విజయవాడ జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంత వాసులకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, సంక్రాంతికి నెల్లూరులో మరో 4,000 మందికి పట్టాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉందని, స్థానిక ఎన్నికల్లో గెలిచి



బీసీ రిజర్వేషన్లను తగ్గించి వైసీపీ అన్యాయం చేసిందని విమర్శ
విజయవాడ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశం
పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ ఒక ఉద్యమంలా కొనసాగుతోందని వెల్లడి
స్థానిక ఎన్నికల విజయంతో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామని ధీమా

# వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం

"వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం. మేం అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూస్తున్నాం. ఏ పార్టీ బతకాలనేది కాదు, వ్యవస్థలు బతకాలి, గ్రామాలు బాగుపడాలి, ప్రజల జీవితాలు మెరుగుపడాలి. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత, వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా అవసరమైన నిధులు అందేలా చర్యలు తీసుకున్నాను" అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో "అడవితల్లి బాట 2.0" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తాము బాధ్యతలు స్వీకరించాక వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు విడుదల చేశామని, తమకు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రూ.2,052 కోట్ల అంచనా వ్యయంతో 2,569 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనలు నిర్మించనున్నట్లు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజావసరాలు తీర్చాల్సిన వందల కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేయడానికి, వాటిని తొలగించడానికి దుర్వినియోగం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అదే నిధులతో ఎన్నో గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించి ఉండవచ్చన్నారు.



రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ స్పష్టం
వైసీపీ మద్దతుదారులు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు కేటాయించామని వెల్లడి
రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

# నిరసనలు ఆపొద్దు.. నేనున్నా..

2లో

## యువతకు రాహుల్ గాంధీ పిలుపు

- రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని వెల్లడి
- మోదీ, అమిత్ షా, భగవత్‌లను విలన్లుగా అభివర్ణించిన రాహుల్
- అరెస్టులు చేసినా వెనక్కి తగ్గేది లేదని కేంద్రానికి సవాల్
- ఢిల్లీలో నిరసనకారుల అరెస్టుల నేపథ్యంలో ఘాటు వ్యాఖ్యలు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యువత తమ నిరసనలను కొనసాగించాలని, వారికి ప్రతిపక్షం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారిని ఓడించి,




## ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి

2లో



- ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డి
- ప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శ
- తెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్
- బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణ
- దేశంలో అశాంతికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని వ్యాఖ్య

నిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో

## ఆఫ్రికా తీరంలో పెను విషాదం.. పడవ ప్రమాదంలో 109 మంది మృతి

ఆఫ్రికా తీరంలో వలసదారులతో వెళుతున్న పడవ బోల్తా
ప్రమాదంలో 15 మంది చిన్నారులతో సహా 109 మంది మరణం
మరో 116 మంది ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న గాలింపు చర్యలు
జిబౌటి నుంచి యెమెన్‌కు వెళుతుండగా జరిగిన ఘోర దుర్ఘటన
80 మందిని అధికారులు కాపాడగా, సహాయక చర్యలు చేపట్టిన ఐఓఎం

4లో



ఆఫ్రికా తీరంలో పెను విషాదం చోటుచేసుకుంది. మెరుగైన భవిష్యత్తు కోసం వలస వెళుతున్న వారి జీవితాలు సముద్రంలో




# జల వివాదాలకు తెరపడేదెప్పుడు?..

## తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని వాటాల పంచాయితీ

2లో

- రాజకీయ ప్రయోజనాల చుట్టే కృష్ణా జలాల వివాదం
- సమన్వయం కొరవడి.. ఇష్టారాజ్యంగా నీటి వినియోగంపై ఆరోపణలు
- రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరక కేఆర్ఎంబీకి సవాళ్లు
- వేసవి ముంచుకొస్తేనే తాగు, సాగునీటి పంపకాలపై హడావుడి

## సంస్థాగత 'రెబల్స్'పై టీపీసీసీ రెక్కీ!



క్షేత్రస్థాయి రాజకీయ పరిణామాలపై ఇప్పటి నుంచే పర్యవేక్షణ
సీఎం ఆదేశంతో రహస్య ఏజెంట్లుగా రంగంలోకి స్టేట్ ఇంటలిజెన్స్ వర్గాలు
ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జిలు, డీసీసీల వ్యతిరేక వైఖరిపై ఆరా

2లో

కొన్ని జిల్లాల్లో ఒకరిద్దరు, మరికొన్ని జిల్లాల్లో పదుల సంఖ్యలో నేతల గుర్తింపు
క్షత్ర పర్యటనల్లో ఉన్న సందర్భాల్లో మంత్రుల వ్యాఖ్యల పైనా సమాచార సేకరణ

# బీఆర్ఎస్ ప్రాదేశిక ఎన్నికల వ్యూహం

## దసరా తర్వాత రంగంలోకి అధినేత కేసీఆర్



- పరిషత్ ఎన్నికల్లో పైచేయి సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ
- సీఎం సహా మంత్రుల నియోజకవర్గాల్లో బహిరంగ సభలు, బస్సు యాత్రలు
- ప్రజా క్షేత్రంలో పట్టు-కోసం ప్రతిపక్షంగా గట్టి పోరాటం
- నియోజకవర్గాల వారీగా పార్టీ పట్ల ప్రజాభిప్రాయ సేకరణ
- కొనసాగుతున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల 'రేస్'కు కారు రె'ఢీ'
- అధినేత ఆదేశంతో రంగంలోకి నియోజకవర్గ ఇంఛార్జీలు, మూడ్‌లోకి గులాబీ శ్రేణులు
- వాస్తవ పరిస్థితులపై ఆరా, నియోజకవర్గాల్లో నేతల తిష్ట.. ప్రత్యర్థులకు ధీటుగా వ్యూహాలు

2లో

రాష్ట్రంలో ప్రాదేశిక ఎన్నికల వ్యూహంలో ప్రధాన ప్రతిపక్షంగా పైచేయి సాధించాలన్న గట్టి పట్టుదల బీఆర్ఎస్‌లో కనిపిస్తోంది. అందుకోసం అగ్రనేతలు మధ్య భారీ కసరత్తు జరుగుతోంది. దసరా తర్వాత అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రంగంలోకి దిగుతారన్న ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. తెలంగాణ భవన్‌లో కనిపించే నేతల నుంచి ధీమా వ్యక్తమవుతోంది. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో పైచేయి సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధమవుతోంది. సీఎం సహా మంత్రుల నియోజకవర్గాలే టార్గెట్‌గా బహిరంగ సభలు, బస్సు యాత్రలు నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఆ దిశగా రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిల్లో కేడర్‌ను సంసిద్ధం చేస్తున్నారు. రాజకీయ భీష్ముడిగా పేరున్న కేసీఆర్ ప్రణాళికలు అనూహ్యంగా ఉంటాయన్నది అందరికీ తెలిసిందే.. కానీ త్వరలోనే జరగనున్న ప్రాదేశిక ఎన్నికలు 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు రెఫరెండమేనని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకటి, రెండు కాదు.. అనేక అంశాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న క్రమంలో సాధారణ ఎన్నికలు గతానికి పూర్తి భిన్నంగా ఉంటాయని జోరుగా చర్చ జరుగుతోంది. రాజకీయ పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నా.. వాటిని అనుకూలంగా మలుచుకోవడంలో కేసీఆర్‌ది




# రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన.. బీఆర్ఎస్, బీజేపీ వ్యూహాలపై ఉత్కంఠ

2లో

పట్టు కోసం పోటా పోటీ ప్రయత్నాలు - అభ్యర్థుల పనితీరు, యువత సమస్యలే కీలకం
అయినా.. గెలుపుపై ఎవరి ధీమా, వారిదే - అధికార, ప్రతిపక్షాలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలు - సామాజిక సమీకరణాలు.. ఓటరు నమోదుపైనే పార్టీల దృష్టి
రెండు పార్టీల రాజకీయ భవితవ్యానికి గీటు-రాయి - రెఫరెండంగా మారుతున్న గ్యాడ్యుయేట్ ఎన్నికలు

తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న రెండు పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలకు కీలకంగా మారనున్నాయి. అభ్యర్థుల ఎంపిక, పట్టభద్రుల ఓటరు నమోదు, సామాజిక

# జల వివాదాలకు తెరపడేదెప్పుడు?..

రాష్ట్ర విభజన జరిగి పన్నెండేళ్లు దాటినా తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం లభించడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా నీటి వాటాలపై పీటముడి వీడటం లేదు. ప్రతి ఏడాది వేసవి సమీపించగానే జలాశయాల్లో నిల్వలు, నీటి విడుదల, సాగు అవసరాలు, తాగునీటి కేటాయింపులపై వివాదాలు మళ్లీ తెరపైకి వస్తున్నాయి. పరస్పర ఆరోపణలు, రాజకీయ విమర్శల మధ్య సమన్వయ ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వడం లేదు. నీటి లభ్యత, ప్రాజెక్టుల సామర్థ్యం, ఆయకట్టు అవసరాలు, భవిష్యత్తు వినియోగంపై ముందస్తు ప్రణాళిక లేకపోవడం సమస్యను మరింత జటిలం చేస్తోంది. ఫలితంగా రెండు రాష్ట్రాల్లోని రైతులు, పట్టణ ప్రజలు నీటి భద్రతపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**రాజకీయాల చుట్టే జల వివాదం!** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా, గోదావరి జలాల వినియోగంపై చాలాకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. అయితే కృష్ణా నదీ జలాల పంపకాల విషయంలో మాత్రం ఇరు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు తీవ్రంగా ఉన్నాయి. తమకు కేటాయించిన వాటా సరిపోవడం లేదని తెలంగాణ వాదిస్తుండగా, తమ సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏపీ కూడా అధిక వాటా కోసం పట్టుబడుతోంది. ప్రాజెక్టుల నిర్మాణం, నీటి మళ్లింపు, జలాశయాల నుంచి విడుదల వంటి అంశాలు వివాదాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రులు కేసీఆర్, వైఎస్ జగన్ జల వివాదాల పరిష్కారంపై చర్చించారు. అయినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదు. ఆ తర్వాత రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమైనప్పటికీ జల వివాదాలకు పూర్తిస్థాయి పరిష్కారం దొరకలేదు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనూ చర్చలు జరిగినా నీటి వాటాలపై ఏకాభిప్రాయం కుదరలేదు.

**వాటాల లెక్కల్లోనే పీటముడి** కృష్ణా జలాల పంపకాల విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గతంలో కేటాయించిన నీటి వాటాపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య భిన్నమైన వాదనలు ఉన్నాయి. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల నీటిని విభజన అనంతరం రెండు రాష్ట్రాలు ఎలా వినియోగించుకోవాలన్న అంశం కీలకంగా మారింది. విభజన తర్వాత తాత్కాలిక అవగాహన ప్రకారం ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించినట్లు గతంలో పేర్కొనబడింది. అయితే ఈ పంపకాలపై తెలంగాణ అసంతృప్తి వ్యక్తం చేస్తూ అధిక వాటా కోరుతోంది. ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన నీటిలో తమకు న్యాయమైన వాటా దక్కాలని డిమాండ్ చేస్తోంది. మరోవైపు ఏపీ కూడా తన అవసరాలను ప్రస్తావిస్తూ నీటి వినియోగంపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తోంది. రెండు రాష్ట్రాల మధ్య అమలులో ఉన్న తాత్కాలిక నీటి పంపకాల విధానం, ట్రిబ్యునల్ కేటాయింపులు, ప్రాజెక్టుల వారీగా వినియోగ లెక్కలు వేర్వేరు అంశాలు కావడంతో వీటిపై స్పష్టత అవసరమవుతోంది. ఈ లెక్కలపై ఏకాభిప్రాయం కుదరకపోవడం వివాదాన్ని మరింత పొడిగిస్తోంది.

**ప్రాజెక్టుల నిర్మాణాలపైనా పేచీ** కృష్ణా నదిపై నిర్మిస్తున్న, నిర్మించాలనుకుంటున్న ప్రాజెక్టులు కూడా రెండు రాష్ట్రాల మధ్య వివాదాలకు కారణమవుతున్నాయి. ఏపీ చేపడుతున్న కొన్ని ప్రాజెక్టులు తమ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తాయని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులపై ఏపీ కూడా అభ్యంతరాలు చెబుతోంది. అనుమతులు, నీటి మళ్లింపు, ప్రాజెక్టుల సామర్థ్యం వంటి అంశాలపై పరస్పర ఆరోపణలు కొనసాగుతున్నాయి.

నీటి వినియోగానికి సంబంధించిన వివాదాలను సాంకేతిక అంశాల ఆధారంగా పరిష్కరించాల్సి ఉండగా, అవి రాజకీయ విమర్శలకు వేదికగా మారుతున్నాయి. ఫలితంగా ప్రాజెక్టుల నిర్మాణం, నీటి కేటాయింపులు, సాగునీటి ప్రణాళికలపై స్పష్టత ఆలస్యమవుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రెండు రాష్ట్రాలు తమ అవసరాలను స్పష్టంగా వెల్లడించి, అందుబాటులో ఉన్న నీటి పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుని ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకోవాలి.

**ప్రాజెక్టులు పూర్తికాక తెలంగాణకు ఇబ్బందులు** కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు తెలంగాణలో చేపట్టిన పలు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఇంకా పూర్తికావాల్సి ఉంది. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరురంగారెడ్డి, డిండి వంటి ప్రాజెక్టుల ద్వారా నీటిని వినియోగించుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా కేటాయింపులు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేక పోతున్నామన్నది తెలంగాణ ప్రభుత్వ వాదన. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం భారీగా ఖర్చు చేసినప్పటికీ, కొన్ని ప్రాజెక్టులు పూర్తికాకపోవడం వల్ల ఆశించిన ప్రయోజనం అందలేదని ప్రస్తుత ప్రభుత్వం విమర్శిస్తోంది. అయితే ప్రాజెక్టుల నిర్మాణ పురోగతి, ఖర్చు, నీటి వినియోగ సామర్థ్యంపై సమగ్ర సమీక్ష అవసరం. కేటాయించిన నీటిని సద్వినియోగం చేసుకునేందుకు మౌలిక సదుపాయాలను పూర్తి చేయడంతో పాటు, నీటి విడుదలకు అనుగుణంగా పంటల ప్రణాళికను రూపొందించుకోవాల్సి ఉంది.

**తాగునీటికి ప్రాధాన్యం.. సాగుపైనా ఆందోళన**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద వరి సాగు చేసే రైతులకు నీటి లభ్యత కీలకం. సాగు చేసిన పంటలకు అవసరమైన సమయంలో నీరు అందకపోతే దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోనూ సాగునీటి అవసరాలు ఉన్నాయి. సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం, పాలేరు, మహబూబాబాద్ ప్రాంతాలతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా నాగార్జునసాగర్ జలాలు కీలకంగా ఉన్నాయి. జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గినప్పుడు తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలా? సాగునీటికి ఎంత మేర కేటాయించాలి? అనే అంశాలపై ముందుగానే ప్రణాళిక అవసరం. వేసవి సమీపించిన తర్వాతే నీటి విడుదలపై చర్చలు జరపడం వల్ల రైతులు, ప్రజల్లో అనిశ్చితి పెరుగుతోంది. అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, అంచనా వేసిన ప్రవాహాలు, తాగునీటి డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని రెండు రాష్ట్రాలు సమన్వయంతో వ్యవహరించాల్సి ఉంది.

**శ్రీశైలం, నాగార్జునసాగర్ నీటిపైనే వివాదం** శ్రీశైలం, నాగార్జునసాగర్ ఉమ్మడి ప్రాజెక్టుల నుంచి నీటి వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య తరచూ విభేదాలు తలెత్తుతున్నాయి. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని ఏ నిష్పత్తిలో వినియోగించుకోవాలి? ఏ రాష్ట్రానికి ఎంత నీరు అవసరం? తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఎలా కల్పించాలి? అనే అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. గతంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశాల్లో ఈ అంశాలు చర్చకు వచ్చినప్పటికీ, రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరని సందర్భాలు ఉన్నాయి. తెలంగాణ తన అవసరాలకు అనుగుణంగా నీటిని కేటాయించాలని కోరుతుండగా, ఏపీ కూడా తాగునీరు, సాగునీటి అవసరాలను ప్రస్తావిస్తోంది. జలాశయాల్లో నిల్వలు, నీటి విడుదల, వినియోగ లెక్కలపై పారదర్శకత లేకపోతే వివాదాలు మరింత ముదిరే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, ప్రాజెక్టుల నిర్వహణ, నీటి విడుదలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడంలో కేఆర్ఎంబీ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. అయితే రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం, నీటి వినియోగంపై పరస్పర ఆరోపణలు రావడం బోర్డుకు సవాలుగా మారుతున్నాయి. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి పరిమాణం, రెండు రాష్ట్రాల అవసరాలు, గత కేటాయింపులు, ప్రస్తుత వినియోగంపై స్పష్టమైన లెక్కలు రూపొందించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. బోర్డు నిర్ణయాలను రెండు రాష్ట్రాలు అమలు చేసేలా సమర్థమైన పర్యవేక్షణ వ్యవస్థ కూడా అవసరం. నీటి పంపకాలపై వివాదం తలెత్తిన ప్రతిసారీ సమావేశాలు నిర్వహించడం కంటే, నీటి సంవత్సరం ప్రారంభంలోనే సమగ్ర కార్యాచరణ రూపొందించడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**ఏపీ వినియోగ సామర్థ్యం.. తెలంగాణ అభ్యంతరాలు** కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ పలు ప్రాజెక్టుల సామర్థ్యాన్ని పెంచినట్లు తెలంగాణ వర్గాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, రాయలసీమ ఎత్తిపోతల పథకం వంటి ప్రాజెక్టుల ద్వారా నీటి మళ్లింపుపై వివాదాలు కొనసాగుతున్నాయి. పోలవరం నుంచి బనకచర్లకు నీటిని మళ్లించే ప్రతిపాదనపైనా తెలంగాణలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా ఎంత నీటిని వినియోగించుకోవచ్చు? వాటికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఇతర రాష్ట్రాల నీటి వాటాలపై ఎలాంటి ప్రభావం ఉంటుంది?

అనే అంశాలను సంబంధిత అధికారులు, నిపుణులు పరిశీలించాల్సి ఉంది. ప్రాజెక్టుల సామర్థ్యం పెంపు లేదా నీటి మళ్లింపు ప్రతిపాదనలపై రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా, సాంకేతిక అధ్యయనాలు, చట్టపరమైన నిబంధనల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

**వేసవికి ముందే కార్యాచరణ అవసరం** ప్రతి ఏడాది వేసవి సమీపించిన తర్వాతే నీటి పంపకాలపై వివాదాలు తీవ్రరూపం దాల్చడం రెండు రాష్ట్రాలకూ ఇబ్బందికరంగా మారుతోంది. జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గినప్పుడు తాగునీటి అవసరాలు, పంటలకు సాగునీటి సరఫరా, పారిశ్రామిక అవసరాల మధ్య సమతుల్యత సాధించడం కష్టమవుతోంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ముందస్తు ప్రణాళిక తప్పనిసరి.

## రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన..

### బీఆర్ఎస్, బీజేపీ వ్యూహాలపై ఉత్కంఠ

సమీకరణాలు, యువత సమస్యలపై పార్టీల వైఖరి.. ఇవన్నీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశాలుగా కనిపిస్తున్నాయి. రాజకీయ పార్టీల బలాబలాల కంటే అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, గత పనితీరు, నిరుద్యోగులు,ఉద్యోగుల సమస్యలపై వారి పోరాటం కూడా ఓటర్ల నిర్ణయంలో కీలకం కానుంది. ఈ ఎన్నికల్లో పట్టభద్రులు ఎవరికి మద్దతు ఇస్తారన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.

**ముందుగానే అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్**

మహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్, వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్ స్థానం నుంచి సామ రామ్మోహన్‌రెడ్డి, వరంగల్‌ఖమ్మంనల్గొండ స్థానం నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని బరిలోకి దింపాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. దీంతో మిగిలిన పార్టీల అభ్యర్థుల ఎంపికపై ఆసక్తి నెలకొంది. సామ రామ్మోహన్‌రెడ్డి గతంలో టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కమిటీ చైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. సర్వోత్తమ్‌రెడ్డి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుమారుడు. కాంగ్రెస్ ఈ రెండు స్థానాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రభుత్వ పనితీరును పట్టభద్రులకు వివరించడంతో పాటు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలను ప్రచారంలోకి తీసుకెళ్లాలని భావిస్తోంది.

**బీఆర్ఎస్ వ్యూహం ఏమిటి?** రెండు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై బీఆర్ఎస్ కసరత్తు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. మహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్ స్థానం నుంచి ప్రస్తుత ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మరోసారి బరిలోకి దింపే అవకాశాలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. వరంగల్‌ఖమ్మంనల్గొండ స్థానం విషయంలోనూ బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. గత ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న చేతిలో ఓటమి పాలైన ఏనుగుల రాకేశ్‌రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. గత ఎన్నికల అనుభవం, క్షేత్రస్థాయిలో పట్టభద్రులతో ఉన్న సంబంధాలు, పార్టీ శ్రేణుల మద్దతు వంటి అంశాలను బీఆర్ఎస్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో బలమైన పోటీ ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది. మహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్ స్థానం కోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు, ఎన్వీ సుభాష్, గంగాపురం వెంకట్‌రెడ్డి తదితరుల పేర్లు చర్చకు వచ్చినట్లు సమాచారం. అయితే అభ్యర్థుల ఎంపికపై పార్టీ అధికారిక ప్రకటన వెలువడే వరకు వీటిని పరిశీలనలో ఉన్న పేర్లుగానే చూడాలి. పట్టభద్రుల్లో తమకు ఉన్న మద్దతును పెంచుకోవడం, ఉద్యోగాలు, విద్యా రంగం, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం ద్వారా ఓటర్లను ఆకర్షించాలని బీజేపీ యోచిస్తున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయంగా నిలవాలన్న వ్యూహంతో ముందుకు సాగితే పోటీ మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది.

**సామాజిక సమీకరణాలపై చర్చ** కాంగ్రెస్ రెండు స్థానాలకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా బీసీ వర్గాల మద్దతు కోసం అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందన్న ఆసక్తి నెలకొంది.

అయితే అభ్యర్థుల సామాజిక నేపథ్యమే ఫలితాలను నిర్ణయిస్తుందని చెప్పలేం. వారి పనితీరు, పట్టభద్రులతో సంబంధాలు, సమస్యలపై స్పందన, పార్టీల ప్రచార వ్యూహాలు కూడా కీలకంగా మారనున్నాయి.

# పూమొగ్గలవిస్ఫోటనం ఎమిలీకవిత్వం

ఎమిలీ డికిన్సన్ (18301886) జీవించి ఉండగా ఏడే ఏడు కవితలు ప్రచురణకు పంపింది. తర్వాత ఆమె టేబిల్ సొరుగులో వద్దెనిమిది వందల కవితలు దొరికాయి. శీర్షికలు లేకుండా, కాలక్రమం వరుస లేకుండా బొత్తులుగా కుట్టేసి పడేసిన ఆ కవితలు ఇప్పుడు ప్రపంచ అత్యుత్తమ సాహిత్యంలో మొదటి వరస దీపాల్లా కూచున్నాయి.ఎమిలీ ఏ ఒక్క ప్రత్యేక సిద్ధాంతానికో, రాజకీయ సాహిత్య ఉద్యమానికో విధేయత చూపలేదు. ఏ ఒక్క కాలాన్నో, దాని చరిత్రనో కవిత్వంతో చిరస్థాయిగా నిలబెట్టాలని వ్యర్థ ఊహలు చెయ్యలేదు. ఆమె కవిత్వం భౌమ్యకాలాలను అనువర్తించని అనాది ఆకారం, ఋతువులకి బాదినీలం చెక్కువెదురని మానవ చింతనాకారం. చిన్నతనంలో దగ్గరి బంధువులు, స్నేహితుల మరణాలు ఆమెను తీవ్రంగా కదిలించాయి. జీవితంలో 'మరణా'న్ని మించిన చిక్కుముడి లేదనిపించింది. ఆ విషాద విభ్రమం తన మనసుకు ఒక శాశ్వత నేపథ్యం అయిపోయింది."జముంఅజ్ఞ "శీ ఎవ (నిష్క్రమణ); మరణమంటే ఉన్నట్టుండి 'ఉండకుండాపోవటం' " అన్నాడు కీట్స్. ఎమిలీ పెర్సోనాలో ఇంకిపోయి వివరవరకూ నిలిచింది షేక్‌స్పియర్, జాన్ కీట్స్. సౌందర్యాన్ని, జీవితాన్ని చూసేటప్పుడే ఇది అశాశ్వతమని విషాదంగా తలచుకునే కవి కీట్స్, సౌందర్యం తాలూకు అన్ని పార్శ్వాలను, దశలను చూడగల ఋషి షేక్‌స్పియర్ ఈ ఇద్దరూ ఎమిలీలో మనకు కనిపిస్తారు. ఎమిలీ ప్రకృతిని చూసిన విధంలో గంభీర శబ్దాలు ఉండవు. రంగారంగ రంగులతో ఒకసారి భళ్ళున తెల్లవారదు. "నేను చెప్తాను సూర్యుడు ఎలా వచ్చాడో" అంటూ, "ఆ తీఅఎఎతీఅ ఫ్ ఫ్అఎఎ" అంటుంది. "ఒక్కో రంగు నిదానంగా పుల విప్పుతూ "నావిప్పుధర్, జాబితీజాత్రీవ, జఙితీత్రీశీ. ఇలా ఒక్కో కాంతిపుంజం రెక్కలు పరుచుకుంటుంటే, కొండలు తమ తలపాగాలను విప్పుతుంటే, చిన్నచిన్న పిట్టలు పాడుతుంటే, ఒక్కో వస్తువూ వెలుతురులో కనపడటం మొదలవుతుంటే, అంచెలంచెలుగా ఉదయం అవుతుంది" అట! నేచర్‌ను ఎమిలీ రొమాంటిక్ కవుల్లా, ట్రాన్సెండెంటల్ కవుల్లా చూడదు. సింబలిస్టుల అందంలో ప్రతీకలనూ వెతకదు. తోటలో పూవులు చూస్తుంది, పాములు కనపడితే అదీ చెప్తుంది.మనిషి, ప్రకృతి, దేవుడు వీరి మధ్య సంబంధాలనూ, దూరాలనూ ఎమిలీ చూసిన విధం పూర్తిగా వేరు, ఇతర కవులతో పోలిస్తే. "సేటిష్ట్ అం ఏఎుబ్ఎ, ఏఎుబ్ఎ తీత్ప్ (సత్యమే సౌందర్యం, సౌందర్యమే సత్యం)" అన్నాడు కీట్స్. ఆమె ఆ రెండిటినీ (సత్యాన్నీ సౌందర్యాన్నీ) అన్నాదమ్ముల్లా చేసింది. పక్కపక్కనే అయినా రెండు విడి విడి సమాధుల్లో పడుకోబెట్టింది. 'చెల్లెలు' అంటున్నది మనతో:"సాలం ఆ ఓఓ, ఖ బఅఅఏ ఐఎవ, ఎవ ఖ దీఅవ్రష్ట్ జెఏజాష్ఇరీఎఎ ఎపె్షవతా్ర్షవ ఖ శ్రీఏఎం" (అలా ఒకరాత్రి కలుసుకున్నాం, సహోదరులుగాగదుల (సమాధుల)/ మధ్య గోడకు అటు ఇటు ఉండి మాట్లాడుకున్నాం.)సాధారణాలు, ప్రేమల్లాయి రెండిటితోనూ ఎమిలీది తిరుగుబాటే. ఆమెకు ఇష్టమైన బైబిల్ కింగ్ జేమ్స్ బైబిల్, ఇష్టమైన జీసస్ బాధపడటం తెలిసిన జీసస్. ఆమెకు క్రీస్తు దయామయుడూ కాదు, ఎన్నో హింసలు పడిన దయనీయుడూ కనపడతాడు. ఆమె కవితల్లో ఏంజెల్స్ సౌందరాంగులూ కావు, తలుపుకవతల దూరదిక్కుల అందమైన దేవదూతలు కాదు, స్వాంకాయలు ఉగ్రరూపులైన 'ఏష్యతటిఒఎఎవ'గా కనపడతారు. ఆమె ప్రార్థన చర్చిలే వెళ్ళి చేయవలసినది కాదు; "× ఏఎపబూ సాఏఎప్ష్ బైఇఎపఎ ఫ్ ఏఅవ్ ఎవ ఖ డీఏఎఎ.." (నేను ప్రార్థన ఇంట్లో ఉండి చేస్తాను), పోనీ ఇల్లే స్వర్గమా! "+శీఎ, ఏఎపబూ ఎవ టతీశీఎ ఎష్ట్ర్ఫ్రవ షెత్రీశీ బ్రహ్మచ్ఛష్రీఈ" (దేవుడా నాకు ఈ ఇంటి బారరలంది తప్పించు) అంటుంది. పరిపాటినీ పెట్టలేక "దీతీతీఅ దీతీఅఒుఖిశ్రీవఎఏ ఎప్తతీశీఒఎఎ" (పుట్టుక బయటపడేస్తుంది ఆదమిల్లను పెళ్ళి మళ్ళీ కప్పేస్తుంది) అని మూడు ముక్కల్లో తేల్చి చెప్పింది.స్నేహితులున్నప్పటికీ ఎమిలీ ఎంచుకున్న జీవితం ఏకాంతమే. ప్రేమించటం బొత్తిగా తెలియనిది కాదు. తన ఉద్విగ్నత సరితూగే ప్రేమ దొరకదనుకుందో లేక తన వ్యక్తిత్వ ఆవరణలోకి ఎవరినీ పూర్తిగా లోపలికి రానివ్వనితత్వమో కానీ ఆమె జీవితంలో ప్రేమ, వివాహం అనే సంఘటనలు లేవు. స్నేహాన్ని, అభిమానాన్ని, ప్రేమను ఉత్తరాల్లో పెట్టేది. న్యూ ఇంగ్లాండ్‌లో తలెత్తిన 1850 నాటి మత పునరుద్ధరణ ఎమిలీని అటో ఇటో తేల్చుకోమన్నది. 'రక్షకుడు', 'సమ్మతం' వంటి ఊహల స్థానంలో(విముక్తి, ఆత్మస్వేచ్ఛ కదా ఇష్టపడిన మాటలు) అనిపించి, 'విముక్తి'ని ఎంచుకుంది తన పవిత్ర పదంగా.ఈ 1850 ముందరి శీతాకాలంతో ఎమర్సన్ కవితలతో గడిచిపోయిందామెకు, "అది ఒక దీర్ఘ శీతాకాలపు స్వప్నం, నేనలా అందులోంచి మేలుకోలేదు," అంది. కానీ మేలుకుంది, కవిత్వంలోకి. కొత్త కవిత్వమూ మేలుకుంది ఆమెతో. ఎమిలీ కవిత్వం కొత్తదనాన్ని అప్పట్లో ఆరాచక వ్యాకరణం అన్నారు; వాక్యం మధ్యలో కాపిటల్ లెటర్స్, విరామ చిహ్నాల స్థానంలో డాష్ గుర్తులు, క్రమం తప్పిన ప్రాసలు చూసి. కష్టమైన కవిత్వమనీ అన్నారు. ఎమిలీ కవిత్వం చదవటంలో కష్టమల్లా కాగితంపైన కనపడుతున్న అక్షరాల్లో లేదు, అవి చెప్పకుండా వదిలేస్తున్న గ్రహించవలసిన పాఠకులు పెట్టవలసిన శ్రద్ధలో ఉంది. అలా అని ఆమె పాడుపుకథలు రాసిన కవయిత్రి అస్సలు కాదు. "జుత్రీఅతీఅఋశత్రీ శ్రీఅఏఒుఖఒుఫ్ష" (పదగ్రస్తం) శైలి ఎమిలీ సృష్టి. పదాల నడుమ ఆమె పెట్టే ఈ " గీతలు, కాగితం మీద నాటిన ఆ పదాల అర్థం మొలకెత్తేందుకు వదిలిన స్థలాలు. 'మాట'కు కవి కల్పించిన స్థలసమయాలను సూచించే ఈ గీత ఎమిలీకే ప్రత్యేకమైన పంక్చువేషన్. పాఠకులకు అగి ఆలోచించటానికి కవి ఇచ్చే అవకాశమది. అప్పటి సాహిత్యకారులకు, ప్రచురణకర్తలకు ఇవి కొరుకుడు పడలేదు. మార్పుకొమ్మని చెప్పి చూశారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం సీట్లు..

ట్రిపుల్ ఇంజిన్ సర్కారును ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు. "ఆరోగ్యవంతమైన, సంపన్న, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్" నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

## వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలోనూ రోడ్లపైకి వచ్చి పోరాడిన జనసైనికులు, వీరమహిళల త్యాగాలను మరువలేమని అన్నారు. వారి త్యాగాలకు గుర్తింపుగా, పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన కార్యకర్తలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కూటమి నాయకులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ఉండాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం ఎంతో క్లిష్టమైన ప్రక్రియ అని, కొండలను తొలచి, రాక్ కటింగ్ వంటి పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తాము నిర్మిస్తున్న రోడ్ల నాణ్యతను స్థానిక ప్రజలే పర్యవేక్షించాలని కోరారు. ఏమైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఉద్యానవనాల అభివృద్ధి, పర్యాటక రంగ ప్రోత్సాహం, మొబైల్ కనెక్టివిటీ వంటి చర్యలు చేపడుతున్నామని వివరించారు. అటవీ అనుమతులు వేగవంతం చేసి సెల్ టవర్లు, రహదారుల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కోరిన పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. అధికార అహంకారంతో ప్రజలను భయపెట్టే రోజులు పోయాయని, తప్పును ప్రశ్నించే ధైర్యంతో పాటు బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు.

## నిరసనలు ఆపొద్దు.. నేనున్నా..

దానిని కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. చెన్నైలో శనివారం జరిగిన "థాట్ ఫ్ కీ గూంజ్" విద్యార్థి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్‌ను పిరికిపందలుగా అభివర్ణించిన రాహుల్.. దశాబ్ద కాలంగా వారితో పోరాడుతున్నందున వారి తీరు తనకు బాగా తెలుసన్నారు. హోంమంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లను ఈ కథలో "విలన్లు" అంటూ ఘాటుగా విమర్శించారు. తమ పోరాటంతో వారికి అందుబాటులో ఉన్న అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. "మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఎంతమంది పోలీసులను మోహరించినా, ప్రతిపక్ష నేతలను, యువతను అరెస్టు చేసినా తాము భయపడబోమని సవాల్ విసిరారు. ఈ మేరకు తన వ్యాఖ్యల వీడియోను 'ఎక్స్'ఖాతాలో పంచుకున్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రదర్శనకు అనుమతి లేదని, 3,000 మందికి పైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. అయితే, నిరసనకారులకు తన పార్టీ అండగా నిలుస్తుందని రాహుల్ స్పష్టం చేశారు.

## ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి

రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీజేపీని ఎలా అణచివేస్తోందో స్వయంగా చూడటానికి రావాలని ఆయన రాహుల్‌ను ఆహ్వానించారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను, 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో విపక్షాలు పోల్చడంపై కిషన్ రెడ్డి స్పందించారు. ఇవి ఎమర్జెన్సీ కాదని, దేశంలో అశాంతి సృష్టించేందుకు కొన్ని దేశ వ్యతిరేక, అంతర్జాతీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందుకే ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విపక్షాలు లేనిపోని సమస్యలను సృష్టించి వ్యవస్థను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు.ప్రజాస్వామ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. "1975లో కాంగ్రెస్ వేలాది మందిని జైళ్లలో పెట్టింది, మీడియాపై నిషేధం విధించింది, పౌరుల హక్కులను కాలరాసింది" అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేయాలన్నా హైకోర్టు అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎలాంటి ఆంక్షలు విధిస్తోందో రాహుల్ వచ్చి చూడాలని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నామని ఆయన వివరించారు.

## బీఆర్ఎస్ ప్రాదేశిక ఎన్నికల వ్యూహం

### దసరా తర్వాత రంగంలోకి అధినేత కేసీఆర్

అందివేసిన చెయ్యి అనేది గత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి.గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల తరహాలోనే 90శాతానికి పైగా జిల్లా పరిషత్, మండల పరిషత్‌లలో పాగా వేస్తామన్న అధికార కాంగ్రెస్ రాజకీయ ఎత్తుగడలకు భిన్నంగా బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కత్తుల నూరుతున్న కాంగ్రెస్, బీజేపీలకు అందనంత ఎత్తులో కేసీఆర్ పొలిటికల్ మాస్టర్ ప్లాన్‌తో సంసిద్ధమై ఉన్నట్లు ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత అనుభవాలను గుణపాఠంగా విజయమే లక్ష్యంగా దూసుకుపోవాలని అధినేత ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జులకు స్పష్టమైన సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది.గత కొంత కాలంగా జిల్లా కమిటీలతో ఆయన నిరంతరం మాట్లాడుతూ క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో పార్టీలుగా బలాబలాలు, గెలుపోటములను భేరీజు వేస్తున్నారు. త్వరలోనే వారందరితో మీటింగ్ పెట్టి ధైర్యాన్ని నూరిపోయనున్నారు. దీంతో ముందస్తు ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు నియోజకవర్గస్థాయి కమిటీలు అన్ని కోణాల్లో సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేలంతా లోకల్ ఎలక్షన్ మూడ్‌లోకి వెళ్లిపోయారు. కేసీఆర్ స్పష్టమైన విధానాన్ని ప్రకటించినా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జీలు అభ్యర్థులను బరిలోకి దింపే విషయంలో అంతర్గత కసరత్తు ముమ్మరం చేశారు. మరోవైపు పోటీ చేసేందుకు ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక కసరత్తు జోరుగా సాగుతోంది. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న స్థానిక నేతలకే ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ ప్రాదేశిక ఎన్నికల్లో గెలిచే పరిస్థితి ఉందా? లేదా? తమపై నియోజకవర్గ ప్రజల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉంది.? అనే విషయాలపై బాధ్యుల ద్వారా సర్వేలు కూడా నిర్వహిస్తున్నారు. తమతమ నియోజకవర్గాల్లో మెజారిటీ సంఖ్యలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలను గెలిపించుకుంటేనే వచ్చే సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ఖాయమన్న కోణంలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు బలాన్ని నిరూపించుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉంది? జనాల్లో తమపై ఎటువంటి అభిప్రాయం ఉన్నాయి? ఏ విషయాల్లో వ్యతిరేక ఉంది? అనే విషయాలపై సర్వేల ద్వారా ఆరా తీస్తూ జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే కొన్ని సర్వే సంస్థలకు చెందిన వ్యక్తులు ప్రజలకు నేరుగా ఫోన్ చేసి ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది? ప్రభుత్వం పట్ల మీ అభిప్రాయం ఏమిటి? సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యేపై మీకున్న అభిప్రాయం ఏమిటి? అన్న కోణంలో సమాచారం సేకరిస్తున్నారు. ధర్డ్ పార్టీ సమాచారం పక్కాగా ఉంటుందన్న కోణంలో ఈ తరహా అనేక విషయాలపై ఆరా తీస్తున్నారు.

## సంస్థాగత 'రెబల్స్'పై టీపీసీసీ రెక్కీ!

పార్టీ సంస్థాగత బలోపేతానికి ఎదురవుతున్న అంతర్గత సమస్యలపై తెలంగాణ కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించింది. ఎక్కడెండాలతో ప్రతిపక్ష బీఆర్ఎస్ చేతులు కలపాలన్న ప్రయత్నాల్లో ఉన్న క్రమంలో క్షేత్రస్థాయిలో ఉనికిని పదిలపరచుకునే దిశగా చర్యలకు శ్రీకారం చుట్టింది. వచ్చే ఎన్నికల నాటికి సొంత పార్టీ నేతల నుంచే రాజకీయ ముప్పు పొంచి ఉందన్న అంతర్గత నివేదికల హెచ్చరికలతో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. కొన్ని జిల్లాలతో పాటు అనేక నియోజకవర్గాల్లో నివురుగప్పిన నిప్పులా కొనసాగుతున్న వర్గ విభేదాలు వాటంతట అవే సమసిపోయే పరిస్థితి కనిపించకపోవడంతో కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని సందర్భాల్లో బహిర్గతమైన విభేదాలు విపక్షాల విమర్శలకు ఊతమిచ్చాయన్న సీనియర్ల వాదనతో ఏకీభవిస్తూ.. తదుపరి పోరులో ఎక్కడికక్కడ కట్టడి చేసేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో పార్టీలోనే ఉంటూ అంతర్గతంగా నష్టం కలిగించే ప్రయత్నం చేస్తున్న రెబల్స్‌పై రెక్కీ నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలతో ప్రభుత్వ విధానాలపైనా ప్రతికూలంగా మాట్లాడుతున్న నేతలతో పాటు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జిలు, డీసీసీల వ్యతిరేక వైఖరిపై ఆరా తీసేందుకు రహస్య ఏజెంట్లుగా స్టేట్ ఇంటలిజెన్స్ వర్గాలు రంగంలోకి దిగాయి. కొన్ని జిల్లాల్లో ఒకరిద్దరు, మరికొన్ని జిల్లాల్లో పదుల సంఖ్యలో ఈ కోవకు చెందిన నేతలను గుర్తించినట్లు పార్టీ వర్గాల సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# పాణ్యం నియోజకవర్గ బీసీ ల విస్తృతస్థాయి సమావేశం

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

### ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** స్థానిక మాధవి నగర్ క్యాంపు కార్యాలయం వద్ద బి.సి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి బీసీల సమీక్ష సమావేశం నిర్వహించిన పాణ్యశ్రీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి , ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , వార్డు ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ అధిష్టానం పార్టీ పరంగా అమలుచేయనున్న 34శాతం బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తూ గౌరు దంపతులు మాట్లాడుతూ బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక చైతన్యంతోనే... గొడ్డలిపార్టీ రాజకీయ ప్రస్థానానికి ముగింపు. ఆవిర్భావం నుంచి బీసీలు టీడీపీ పక్షాన నిలవడాన్ని జగన్ భరించలేకపోతున్నాడు. 16,800 స్థానిక సంస్థల పదవుల్ని బీసీలకు దక్కకుండా చేసిన బీసీ ద్రోహి జగన్. జగన్ అడ్డుకోకుంటే, బీసీలకు ప్రభుత్వ రిజర్వేషన్లే అమలయ్యేవి. జీవోల ద్వారా కూటమి ప్రభుత్వం బీసీలకు సముచిత రాజకీయ ప్రాధాన్యం కల్పించేది. ఐదేళ్లు బీసీల్ని అన్నివిధాల అణచివేసిన జగన్.. వైసీపీనేతలు, ఇప్పుడు వారి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది అని తెలిపారు.

# నేడే నగరపాలకలో అర్జీల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత తదితర సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు రాలేని పౌరులు 7422992299 నంబర్‌కు కాల్ చేయడం లేదా వాట్సాప్ సందేశం ద్వారా తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని కమిషనర్ సూచించారు.

# నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 11(నంది పత్రిక):** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్) నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వినతులను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని, అర్జీల పరిష్కార స్థితిని టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయిలో సమస్యలను పరిష్కరించుకోవాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించాలని ఆదేశించారు.

# ఓంకారంలో దసరా శరన్నవరాత్రులు ప్రారంభం





**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 11:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం దసరా శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఆదివారం దేవి దసరా శరన్నవరాత్రుల సంద ర్భంగా వినాయకునికి, ఓంకార సిద్దేశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారం అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. నవగ్రహ మండపరాధన మహా మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదం విచరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ నాగప్రసాద్, చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు భాస్కర శర్మ, సురేష్ శర్మ, భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. నవరాత్రుల సందర్భంగా బండి ఆత్మకూరు జనార్ధన స్వామి దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. అంతకుముందు అమ్మవారిని ముందు నది నుండి కలశ స్థాపన గావించిన అనంతరం వీధుల గుండా ఖడ్గాలు స్తుతిస్తూ ఆలయంలో అమ్మవారిని కూర్చోబెట్టారు. అమ్మవారిని అందంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. త్రిపుర సుందరి దేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే జ్ఞానం చదువుతోపాటు చిన్న పిల్లలకు రక్షణ లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. గ్రామంలోని చౌడేశ్వరి ఆలయంలో కూడా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామాలలో నేటి నుండి పండుగ వాతావరణం నెలకొంది. నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు బండి ఆత్మకూరులో హరికథ కాలక్షేప కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

# నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలోని మునగలపాడు 15 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రంలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనుల నేపథ్యంలో సోమవారం పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడునుందని కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నగర ప్రజలు సహకరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సదరు ప్రాంతాల ప్రజలు అవసరమైన మేరకు ముందుగానే నీటిని నిల్వ చేసుకుని, నీటి సరఫరా పునరుద్ధరించే వరకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.కర్నూలు నియోజకవర్గ పరిధిలో: వాణిజ్య నగర్, బాబా బృందావన్ నగర్, రాజీవ్ నగర్, శిల్పా లైన్, చంద్ బేకరీ లైన్, విద్యా మందిరం స్కూల్ లైన్, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లైన్. **కల్లూరు పరిధిలో:** ఆదిత్య నగర్, జయ సాయి విల్లాస్, రాధా నగర్, రేణుక నగర్, స్కంద హైబిస్కస్, లోటస్, బీసీ కాలనీ, లెప్రసీ కాలనీ, బోసిరెడ్డి కాలనీ, రాఘవేంద్ర నిలయం లైన్, సోమిశెట్టి కాలనీ, విష్ణు టౌన్‌షిప్, వసుంధర హోమ్స్, నాగేంద్ర నగర్, డబ్ల్యూఎస్ కాలనీ ఈఎల్ఎస్ఆర్, నిర్మల్ నగర్, డీ-మార్ట్ వెనుక ప్రాంతం, సుంకులమ్మ ఆలయం లైన్. **కోడుమూరు నియోజకవర్గ పరిధిలో:** విజయలక్ష్మి నగర్, సంతోష్ నగర్‌లో కొంత భాగం, రహమత్ నగర్, సమతా నగర్, ఉమర్ నగర్, బాబా ఆఫీసర్స్ కాలనీ, మారుతి రెసిడెన్సీ, మ్యాపుల్ హోమ్స్, మామిడాలపాడు, వసంత రెసిడెన్సీ, విజయ నగర్ కాలనీ, మసా మసీదు ప్రాంతం, కృష్ణారెడ్డి నగర్ ఈఎల్ఎస్ఆర్.కాలనీలలో నేడు నీటి సరఫరాకు అంతరాయం కలుగును.

# దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** ఈ నెల 21న దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం తుంగభద్ర నది వద్ద సంకల్‌బాగ్‌లోని దుర్గామాత ఘాట్‌ను పరిశీలించారు. గుర్రపు డెక్క తొలగింపు, పారిశుద్ధ్య పనులు, మెటల్ రోడ్డు నిర్మాణం, జంగిల్ క్లియరెన్స్ పనులను వెంటనే చేపట్టాలని, క్రేన్లు, విద్యుత్ దీపాలు, వేదిక, తాగునీటి సరఫరా ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, ఏఈ జనార్ధన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



**డోన్ – నంది పత్రిక అక్టోబర్ 11** డోన్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ఆదివారం డోన్ మండలం వెంకటనాయునిపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి వాటర్ గ్రిడ్ పైప్‌లైన్ ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలను ప్రారంభించి గ్రామ ప్రజలకు తాగునీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల కనీస అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

**ఉడుములపాడు చెరువు నుంచి నీటి విడుదల** ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉడుములపాడు చెరువు నుంచి వెంకటనాయునిపల్లి గ్రామంలోని నీటికుంటకు నీటిని విడుదల చేశారు. దీంతో గ్రామంలో నీటి అవసరాలు తీర్చేందుకు మరింత అవకాశం ఏర్పడనుంది. తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు నీటి లభ్యతను మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే తీసుకున్న చర్యలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

**పలువురు నాయకులు హాజరు** ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రేణుక, భాస్కర్ నాయుడు, వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ, నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు సత్యం రాజు, రామాంజనేయులు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ ఆలా మోహన్ రెడ్డి, అర్జున్ రెడ్డి, శేషి రెడ్డి, బీజేపీ నాయకుడు రమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

### మొదటిరోజు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి



**మహానంది అక్టోబర్ 11 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో శ్రీ అంకాల పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఆదివారం నాడు బాల త్రిపుర సుందరి దేవిగా శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు రామ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకార్చనలు, చండీ పారాయణం,చండీ హోమం, మహా హారతి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం కుంకుమార్చన,మహా మంగళ హారతులు,పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. 10 రోజుల పాటు జరిగే ఈ శరన్నవరాత్రి వేడుకల్లో ప్రతిరోజు అమ్మవారు భక్తులకు విశేష అలంకారాలలో దర్శనమిస్తారని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.మొదటిరోజు పూజా కార్యక్రమాలకు పాశం కళావతి దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల బాలయ్య,ఉల్లి మధు, లక్కాకుల చిన్న కాశయ్య దంపతులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి దేవస్థానంలో ప్రారంభమైన దసరా పూజలు.

### స్వస్తిశ్రీ పరాభావ నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమితో ప్రారంభం.





**బేతంచెర్ల అక్టోబర్ 11 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణంలో గల శ్రీ వాసవీ కాన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం (అమ్మవారి శాల) నందు, దసరా నవరాత్రుల పూజా కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా స్వస్తిశ్రీ పరాభావ నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి ఆదివారం తెల్ల వారు జామున 5 గంటలకు కలశస్థాపన, ఉదయం రుద్రాభిషేఖము, షోడాషోపచార పూజలు,నవగ్రహ పూజలు,అమ్మవారికి కుంకుమార్చన, మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళ హారతి, రాత్రి 8 గంటలకు మహా మంగళ హారతి, ప్రసాద వినియోగ కార్య క్రమాలు జరిగాయి .కీ.శే.యిటికేల రాచయ్య శ్రేష్టి కుమారులు (శాశ్వత పూజ), కీ.శే.గూటూరు కొత్తూరు సుబ్బయ్య శ్రేష్టి వీరి భార్య కీ.శే.గుర్రమ్మ (శ్రీ ధర్ మెడికల్స్, శాశ్వత పూజ), అలాగే గుండా జగన్ మోహన్ రావు వీరి భార్య శ్యామల & సన్, మరియు కీ.శే. యాడికి లక్ష్మీ నారాయణ సన్ కుమార స్వామి వీరి భార్య సుధారాణి & సన్స్, గం.భా.స.ఆలం పల్లె రాజ శేఖర్ వీరి భార్య మాధవి,అలాగే ఇల్లూరు వెంకట సుబ్బమ్మ సన్ సురేశ్ వీరి భార్య సునీత మరియు మలిపెద్ది వెంకట రమణ వీరి భార్య లక్ష్మీ ప్రభ మొదలగు భక్తాదులతో రాత్రి పూజలు జరిపించడమైనది. శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారముతో అమ్మ వారు భక్తులకు దర్శనం కల్పించారు.అమ్మవారికి పట్టు చీర సేవకు గాను, 2 వేల 5 వందలు రూపాయలును, గుండా జగన్ మోహన్ రావు వీరి భార్య శ్యామల & సన్ సానకుల గోత్రం వారు సమర్పించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు...

### జిల్లా వ్యాప్తంగా రహవీర్ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి.... జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



**నంద్యాల క్రైం, అక్టోబర్11(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు, ఆయా సబ్ డివిజన్ల పోలీస్ అధికారుల సూచనలతో జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన కూడళ్లు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో సంబంధిత పోలీస్ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, రహవీర్ పథకంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, యువత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులకు సకాలంలో సహాయం అందించి, వారి ప్రాణాలను కాపాడేందుకు ఆసుపత్రికి చేసిన ఒక్కో రహవీర్ కు 25,000/నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం అందించే అవకాశం ఉంది. కావున అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాదం నుండి బాధితులకు సహాయం చేయడానికి భయపడకుండా, వెంటనే సంబంధిత అత్యవసర సేవలకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని, కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తాము రోడ్డు భద్రతా నియమాలను పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# వివాహ నిశ్చితార్థనికి హాజరైన మాజీ మంత్రి బుగ్గన.



**బేతంచెర్ల: అక్టోబర్ 11 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణానికి చెందిన వైసిపి నాయకులు దూదేకుల ప్లాట్ దస్తగిరి కుమార్తె డి.షహనాజ్ & డి.మహమ్మద్ షఫీవుల్లాల వివాహ నిశ్చితార్థ కార్యక్రమం బేతంచెర్ల పట్టణంలో వారి ఇంటి దగ్గర జరిగింది. ఈ వివాహ నిశ్చితార్థనానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, కాబోయే నూతన వధు వరులను అక్షింతలు వేసి ఆశీర్వ దించారు.మాజీ మంత్రి బుగ్గన వెంట నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానం పాలక మండలి మాజీ చైర్మన్ అంబాపురం బాలీశ్వర రెడ్డి ,టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ ఇబ్రహీం,జిల్లా ప్రధాన కార్యదర్శి సీతా రామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీ కృష్ణ, వైసిపి నాయకులు బుగ్గన మనుమోహన్ రెడ్డి,పిక్కిలి మనోహర్ నాయుడు, నిరంజన్,ఫణిసాయి తదితరులు నిశ్చితార్థం నికి హాజరై కాబోయే నూతన వధు వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# పెళ్లయిన మూడోరోజే భర్త, అత్తమామలను లేపేసేందుకు ప్లాన్.. కొత్త పెళ్లికూతురు అరెస్ట్

మహారాష్ట్రలోని జలగావ్ జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. పెళ్లయిన మూడో రోజే ఓ నవవధువు తన భర్త, అత్తమామలకు భోజనంలో విషం పెట్టి చంపేందుకు ప్రయత్నించింది. ఈ ఘటన తర్వాత నగదు, నగలతో పారిపోతున్న ఆమెను, మరో మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పోలీసుల కథనం ప్రకారం, జలగావ్ జిల్లా పరోలా తాలూకాలోని వెల్హానే గ్రామంలో

# బీసీలకు స్థానిక సంస్థల్లో సముచిత ప్రాధాన్యం కల్పిస్తాం

### జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, వై. నాగేశ్వరరావు యాదవ్

**డోన్ - నంది పత్రిక, అక్టోబర్ 11** బీసీలకు రాజకీయంగా, సామాజికంగా సముచిత ప్రాధాన్యం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం డోన్ పట్టణంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలకు చెందిన బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో దివంగత ఎన్టీ రామారావు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని వారు అన్నారు.



తదనంతరం చంద్రబాబు నాయుడు హయాంలో బీసీల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయని, 2019లో వాటిని 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీలు రాజకీయంగా నష్టపోయారని వారు విమర్శించారు. రిజర్వేషన్ల తగ్గింపుతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్థాయిల్లో సుమారు 17 వేల మంది బీసీలు పదవులకు దూరమయ్యారని ఆరోపించారు.

**జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు** ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు ముందుకు సాగుతోందని నాయకులు తెలిపారు. రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిషన్ సూచనల ఆధారంగా జనాభా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల్లో వివిధ కేటగిరీలకు రిజర్వేషన్లు కేటాయించినట్లు వివరించారు. వారి వివరాల ప్రకారం మేయర్ పదవులకు 35.29 శాతం, మున్సిపల్ చైర్మన్ పదవులకు 33.02 శాతం, పట్టణ వార్డులకు 32.78 శాతం, గ్రామ పంచాయతీ వార్డులకు 26.73 శాతం, సర్పంచ్ పదవులకు 23.08 శాతం, ఎంపీటీసీ పదవులకు 25.55 శాతం, ఎంపీపీ పదవులకు 24.60 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు తెలిపారు. బీసీలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎం.ఎల్.ఏ గపుర్ ను పరామర్శించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** పుత్రశోకంతో శోకసంద్రంలో ఉన్న సీ.పీ.ఏం సీనియర్ నేత, కర్నూలు మాజీ ఎం.ఎల్.ఏ ఏం.ఏ గఫుర్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు పరామర్శించారు.. గఫుర్ కుమారుడు కిరణ్ అమెరికా లో గుండె పోటు తో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీ, నగరంలోని వెంకరమణ కాలనీలో గల గఫుర్ ఇంటికి వెళ్లి ఆయనను ఓదార్చారు...ఈ సందర్భంగా మృతికి గల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కిరణ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎంపీ నాగరాజు, ఈ క్లిష్ట సమయంలో గఫుర్ దంపతులకు భగవంతుడు మనోధైర్యాన్ని కలిపించాలని ఆకాంక్షించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని స్థానాల్లోను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం

### వైస్సార్సీపీ రీజినల్ కోర్డినేటర్ భూమన కరుణాకర్ రెడ్డి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** వైస్సార్సీపీ కో ఆర్డినేటర్ భూమన కరుణాకర్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన సందర్బంగా వైస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ఇంట్లో జిల్లా ముఖ్య నేతలతో ముఖ్య సమావేశం నిర్వహించారు తదనంతరం మీడియా సమావేశం నిర్వహించారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు దాస్టిక పాలన కొనసాగుతుందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో పోలీస్ యంత్రాంగం కూటమి పక్షాన నిలబడి వేధింపులకు గురి చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటి చేసేందుకు వైఎస్ఆర్సీపీ సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పీటీసీ, మున్సిపల్ కార్పోరేషన్ లో పార్టీ బలంగా ఉంది. బీసీ లకు న్యాయం చేస్తామని బాబు మోసం చేశారని బబీసీలకు 34% రిజర్వేషన్ పేరుతో బీసీలని వెన్నుపోటు పోడిచారని ఆరోపించారు. వైస్సార్సీపీ హయాంలో బీసీలకు ఎక్కువ స్థానాలు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద పీట వేశామని తెలిపారు. స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రాలు ఆలస్యంగా ఇచ్చే అధికారులపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యేలు కంగాటి శ్రీదేవి , వై సాయి ప్రసాద్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయ కర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జీలు ఎర్రకోట రాజీవ్ రెడ్డి , ఆదిమూలపు సతీష్ , వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి మరియు యువజన విభాగ నాయకుడు బుట్టా ప్రతుల్ , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జయహో బీసీ నినాదం కాదు.. కూటమి ప్రభుత్వ విధానం

### బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్



**డోన్ నంది పత్రిక, అక్టోబర్ 11** బీసీల అభ్యున్నతి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. 'జయహో బీసీ' అనేది కేవలం నినాదం కాదని, కూటమి ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి అండగా నిలుస్తున్నారని, గత ఎన్నికల్లో కూటమి పార్టీలకు బీసీలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారని పేర్కొన్నారు. కూటమికి లభించిన 57 శాతం ఓట్లు, 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో వచ్చిన సీట్లలో బీసీల పాత్ర కీలకమని అన్నారు. బీసీలకు ఎంత చేసినా తక్కువేనని, వారి అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

**బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత** 1987లో ఎన్టీ రామారావు స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించి క్షేత్రస్థాయిలో నాయకత్వం పెరిగేందుకు మార్గం సుగమం చేశారని సుబ్బారెడ్డి గుర్తుచేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని తెలిపారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గాయని విమర్శించారు. రిజర్వేషన్ల విషయంలో తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోకపోవడంతో బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. 20192024 మధ్య బీసీ నాయకత్వం ఎదగకుండా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. 2024 ఎన్నికల సందర్భంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని కూటమి హామీ ఇచ్చిందని, ఆ హామీ మేరకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు.

**న్యాయపరమైన అడ్డంకులను అధిగమించే ప్రయత్నం**

బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు తీర్పు అనంతరం న్యాయనిపుణులను సంప్రదించి, సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు సుబ్బారెడ్డి తెలిపారు. అయితే, సుప్రీంకోర్టు కూడా హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించిందన్నారు.

ఈ నేపథ్యంలో రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ సిఫార్సులను అధ్యయనం చేసి, బీసీలకు చట్టపరంగా సాధ్యమైన మేరకు రిజర్వేషన్లు కల్పించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతోపాటు, రాజకీయంగా వారికి మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

**స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వివరాలు**

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ సిఫార్సుల ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన రిజర్వేషన్ల వివరాలను సుబ్బారెడ్డి వెల్లడించారు.

గ్రామ వార్డు సభ్యులకు 26.73 శాతం
గ్రామ సర్పంచులకు 27.95 శాతం
ఎంపీటీసీ సభ్యులకు 25.55 శాతం
ఎంపీపీలు, జెడ్పీటీసీలకు 24.60 శాతం
జెడ్పీ చైర్‌పర్సన్లకు 23.08 శాతం
పట్టణ వార్డు సభ్యులకు 32.78 శాతం
మున్సిపల్ చైర్మన్లకు 33.02 శాతం ఈ రిజర్వేషన్ల అమలుతో స్థానిక సంస్థల్లో బీసీలకు ప్రాతినిధ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. కొన్ని కేటగిరీల్లో రిజర్వేషన్లు 34 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ, కూటమి పార్టీల తరఫున ఆ లోటును భర్తీ చేసేలా బీసీలకు సీట్లు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 40 శాతం వరకు బీసీలకు సీట్లు కల్పించే యోచనస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతానికి మించి సీట్లు కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిందని సుబ్బారెడ్డి తెలిపారు. అవసరమైన కసరత్తు చేసి, కొన్ని సందర్భాల్లో 40 శాతం వరకు బీసీలకు సీట్లు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయాల్లో బీసీల సలహాలు, సూచనలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి అభిప్రాయాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించడంతోపాటు, అన్ని రంగాల్లో వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. జయహో బీసీ.. నినాదం కాదు, కూటమి ప్రభుత్వ విధానం అని ఆయన పునరుద్ఘాటించారు.

## కౌంటింగ్ కేంద్రం వద్ద ముమ్మర ఏర్పాట్లు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్న నేపథ్యంలో నగర శివార్లలోని అథేనా స్కూల్ వద్ద అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేయాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, మున్సిపల్ అధికారులతో కలిసి అథేనా స్కూల్‌ను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ కేంద్రం, ఎన్నికల సామగ్రి పంపిణీ, పార్కింగ్, మరుగుదొడ్లు, రాకపోకలకు రహదారులు, మెటర్ రోడ్డు, జంగిల్ క్లియరెన్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి, అవసరమైన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కింగ్, బ్యాలెట్ బాక్సుల భద్రత, రాకపోకలు, బారికేడ్ల ఏర్పాట్లపై డీఎస్పీతో చర్చించారు. స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, సీఐలు చంద్రబాబు నాయుడు, తేజోమూర్తి, డిసిపి శబ్నం శాస్త్రీ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు నరేష్, పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, ఏఈ జనార్ధన్ పాల్గొన్నారు.




# ఆడపిల్లలను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం





### జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ శారదా బాయి.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్11(నంది పత్రిక):-** అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా ఈరోజు వైద్య సిబ్బంది, ఆర్ ఆర్ నర్సింగ్ విద్యార్థులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శారదాబాయి సమావేశం ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ శారదాబాయి మాట్లాడుతూ ఆడపిల్లలను బ్రతకనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాంబాలికల హక్కులలో పెట్టుబడులు పెడదాం మగ బిడ్డ ఆడ బిడ్డని తేడా లేకుండా ప్రజలను చైతన్య పరిచే బాధ్యత వైద్య సిబ్బంది మీద ఉంది అన్నారు బాలికలకు వారి హక్కుల గురించి వారి చట్టాల గురించి ఆరోగ్య విద్య అందించాలన్నారు ఆడబిడ్డ సమాజానికి ఎంతో అవసరమని అటువంటి ఆడబిడ్డను సమానంగా తల్లిదండ్రులు చూడాలని ఉన్నత చదువులు చదివించాలని కోరారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల విద్యార్థులకు ఆడపిల్లను బతకనిద్దాం అనే నినాదం మీద ఫిలిం షో కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని మొదటి బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి విద్యార్థుల టీములకు రేపు పిజిఆర్ఎస్ భవనంలో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ రాజకుమారి గనియ గారి చేతుల మీదుగా బహుమతులు విద్యార్థులకు అందజేస్తారని డిఎంహెఓ డాక్టర్ శారదా బాయి ,తెలిపారు ఆడబిడ్డలకు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల కుటుంబాన్ని అర్థం చేసుకోలేక కాన్పు సమయంలో కష్టాలు పడుతూ సంసార బాధ్యతలు తెలియకపోవడంఆమె నిర్ణయంయం తీసుకోలేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు సమాజంలో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని వాటిని పెంపొందించవలసిన బాధ్యత ప్రతి పౌరుని మీద ఉందని తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు ఆడపిల్ల లేదా మగ బిడ్డ అని స్కానింగ్ సెంటర్ లోకి వెళ్లి అడగకూడద నీ, అడిగినటువంటి వారికి లింగ నిర్ధారణ చెప్పిన వైద్యులకు పిసిపి ఎన్డిటి 1994 చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ ఓ లలిత. సూపరిండెంట్ డాక్టర్ చిట్టిబాబు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జగదీశ్ చంద్రారెడ్డి డాక్టర్ కాంతారావు నాయక్ డెమో మల్లేపల్లి పామన్న వైద్యులు ఆర్ఆర్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ముస్లిం మైనార్టీ నాయకుడి కుమార్తె వివాహానికి హాజరైన మాజీ మంత్రి బుగ్గన

**డోన్ - నంది పత్రిక అక్టోబర్ 11** డోన్ పట్టణంలోని ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదివారం డోన్ పట్టణంలోని షాదీ ఖానాలో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. పాతపేటకు చెందిన ముస్లిం మైనార్టీ వైఎస్సార్‌సీపీ నాయకుడు హనీఫ్ కుమార్తె వివాహానికి హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటించారు. వివాహ వేడుకలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది. ఈ వివాహ వేడుకలో డోన్ పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, నంద్యాల జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, యువజన విభాగ అధ్యక్షులు చలం వంశీ, విద్యార్థి విభాగ



అధ్యక్షులు శశి, యువ నాయకుడు వలి, వాణిజ్య విభాగ అధ్యక్షులు మేడ రాఘవేంద్ర గుప్తా, తలారి సుంకన్న, మన్సూర్ భాషా తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నానా పటేకర్ మృతిపై వీడిన సస్పెన్స్.. గుండెపోటుతోనే మరణం

ప్రముఖ నటుడు నానా పటేకర్ మృతికి సంబంధించిన సస్పెన్స్‌కు తెరపడింది. ఆయన మరణం సహజమైనదేనని, తీవ్రమైన గుండెపోటు కారణంగానే ప్రాణాలు కోల్పోయారని తుది పోస్ట్‌మార్టం నివేదిక స్పష్టం చేసింది. గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (+వీజు) వైద్యుల బృందం ఈ నివేదికను గోవా పోలీసులకు అందజేసింది. ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధ్రువీకరించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమనిలో రక్తం గడ్డకట్టడంతో గుండెపోటు సంభవించి నానా పటేకర్ మరణించారు. పోస్ట్‌మార్టం నివేదిక వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేయగా, వారు కూడా అంగీకరించారని, ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని పోలీసులు పేర్కొన్నారు.

# అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే హెచ్చరించారు నిన్నటి రోజున దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున, విజయవాడ కేంద్రంలో పోలీస్ బలగాలు విద్యార్థి యువజన వామపక్ష, ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఈసీ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు, ఎస్ యు సి ఐ జిల్లా నాయకులు నాగన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు భాస్కర్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో 13.39 కోట్లు ఓట్లు గల్లంతయాన్ని గత నెల రోజుల నుండి దేశవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాలు వామపక్ష పార్టీలు, ప్రతిపక్షాలు ఓట్ల తెల్లగింపుకు కారణమైన కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఆందోళన చేస్తా ఉంటే స్పందించాల్సిన బీజేపీ ప్రభుత్వం జ్ఞానేశ్ కుమార్ ని కాపాడడం కోసం అక్టోబర్ 10వ తేదీన చలో ఢిల్లీ పిలుపునిస్తే 56 ఇంచుల ఛాతి ఉన్న నరేంద్ర మోడీ ప్రజా ఉద్యమానికి భయపడి ఢిల్లీ నగరంలో 57 మెట్రో స్టేషన్లను మూసి వేయడమే కాకుండా దేశ నలుమూలల నుండి ఢిల్లీకి వస్తున్న రైలు నిలిపివేసి, ఇంటర్నెట్ బందు చేసి, ఎమర్జెన్సీని తలపించే విధంగా దాదాపు 50 వేల మంది



పారామెడికల్ పోలీసులను ఢిల్లీ నగర వీధులలో దింపి శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి యువజన రాజకీయ పార్టీ నాయకులను విచక్షణారహితంగా అరెస్టు చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమే అని ఆయన మండిపడ్డారు బిజెపి ప్రభుత్వంలో భాగస్వామ్యైన కూటమి ప్రభుత్వం ఓట్ల చోరీకి వ్యతిరేకంగా రాజ్ భవన్ కి పిలుపునిచ్చిన సందర్భంలో కూటమి ప్రభుత్వం అన్యాయంగా పార్టీ ఆఫీసులోకి చొరబడి యువకులను విద్యార్థులను వామపక్ష పార్టీలు నాయకులను ఏడ్చుకుంటూ వెళ్లి అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా ఉద్యమానికి స్పందించి చీఫ్ ఎలక్షన్ కమిషన్ జ్ఞానేశ్ కుమార్ చేయాలని లేనిపక్షంలో ప్రజా ఆగ్రహంలో బిజెపి ప్రభుత్వం కొట్టుకుపోతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు అన్వర్,భద్రకుమార్ పిడిఎస్యు నాయకులు రమణ, ఏఐడీఎస్ఓ నాయకులు హరీష్, సిపిఐ నగర నాయకులు చంటి రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు**

**భద్రపరిచిన ఎన్నికల సామగ్రి పరిశీలన**

**సామగ్రి పంపిణీకి ముందస్తు చర్యలు**

**ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం**



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి, సకాలంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎన్నికల సామగ్రి నిల్వ కేంద్రాన్ని పరిశీలించి, భద్రపరిచిన సామగ్రిని తనిఖీ చేశారు.ఎన్నికల సామగ్రిని భద్రంగా ఉంచడంతో పాటు సంబంధిత అధికారులకు సకాలంలో పంపిణీ చేసేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని, పంపిణీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆర్వో వాజిద్, డిసిపి శబ్బం శాస్త్రీ, కార్యదర్శి నాగరాజు, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను పాటించని నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి



**పేపర్ల ప్రకటనలకు పరిమితమైన డిఇఓ, ఆర్ఐఓ తక్షణమే నారాయణ విద్యా సంస్థలపై విచారణ చేపట్టి,గుర్తింపు రద్దు చేయాలి ఏఐఎస్ఎఫ్**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని నారాయణ విద్యాసంస్థలు దసరా సెలవులలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా వ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలు వర్క్ షాప్ పేరుతో స్కూల్స్, కాలేజ్ లు నిర్వహించి లెక్చరర్స్ కు ట్రైనింగ్ క్లాసులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా అడ్డుకొని స్కూల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎస్. ఈరేష్ బి.రంగస్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దసరా సెలవులు రాష్ట్ర ప్రభుత్వం, డిఇఓ, ఆర్ఐఓ ఆదేశాలు జారీ చేశారు.కానీ ప్రభుత్వ నియామ నిబంధనలకు వ్యతిరేకంగా నారాయణ విద్యాసంస్థలు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు ప్రైవేట్ క్లాసులు పెడుతున్నారని వారన్నారు. స్కూల్, కాలేజ్ లలో పనిచేస్తున్న లెక్చరర్స్ కి పెద్ద పెద్ద ర్యాంకులు రావాలని వారిని మానసికంగా వేధిస్తూ శారీరకంగా రక్తం పీడిస్తూ వెన్ను విరుస్తున్నారు సెలవుల రోజుల్లో కూడా వర్క్ షాప్ పేరుతో ట్రైనింగ్ క్లాస్ లు నిర్వహించడం దారుణం అన్నారు. విద్యార్థులు లెక్చరర్స్, ఉపాధ్యాయులు చాలా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. సెలవుల సమయంలో అయిన విద్యార్థులకు లెక్చరర్స్ కి ఒత్తిడి నుంచి తల్లిదండ్రులు, పిల్లలతో కలసి ఉపశమనం కలిగించేందుకు, ఈ సెలవులు ఉపయోగ పడతాయన్నారు. నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం మాకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవు మా ఇష్టారాజ్యంగా నడుపుతాము అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు డిఇఓ,ఆర్ఐఓ పేపర్ల ప్రకటనలకు పరిమితం అయ్యారు తప్ప .క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకుండా పరమేతమయ్యారు న్నారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి నారాయణ విద్యాసంస్థలను పూర్తిస్థాయిలో విచారణ చేసి సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) గా విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులకు లెక్చరర్ లకు అండగా ప్రత్యక్షంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు రాస్తారోకోలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శి ఎస్.అభిషేక్, సి.అశోక్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామి, అభి తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# నంద్యాల జిల్లాలో స్థానిక సంస్థ ల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

### జిల్లా పరిషత్ డిప్యూటీ సీ ఈ ఓ సుబ్బారెడ్డి.

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 11 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రభుత్వం రిజర్వేషన్ జీవో విడుదల చేసిన వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ సర్పంచ్, వార్డుల రిజర్వేషన్ ప్రకటన చేస్తామని నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీ ఈ ఓ సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ అడిషనల్ కమిషనర్ స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని 28 మంది ఎంపీడీఓ, ఎన్నికల విభాగం అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీ ఈ ఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో 28 మండలాల్లో



ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డులకు ఎన్నికలు జరగనున్నాయని, కొత్తగా ఏర్పడ్డ నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ కు రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ కోసం రిజర్వేషన్ ప్రకటిస్తుందన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితా ప్రకటించామని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీపీ ఎన్నికల రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతుందని, రిజర్వేషన్ జీవో రాగానే సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. 2011 జనాభా లెక్కలు, తాజా ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్ల ఖరారు చేస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి 50% రిజర్వేషన్లు, మహిళలకు 50% రిజర్వేషన్ ప్రాతినిధ్యం కల్పించేలా సన్నాహాలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి వెల్లడించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్ జిల్లా కలెక్టర్ ప్రకటిస్తారని, సర్పంచ్, వార్డు మెంబెర్స్ కు జిల్లా పరిషత్ రిజర్వేషన్ ప్రకటిస్తుందన్నారు. నంద్యాల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకటన జీవో కోసం ఎదురు చూస్తున్నామని నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీ ఈ ఓ సుబ్బారెడ్డి వెల్లడించారు.

# ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు పోరాట సమితి నూతన కార్యాలయాన్ని వెల్దుర్తి సీఐ తో కలసి ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర అధ్యక్షులు శివ రామయ్య ఆచారి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** వెల్దుర్తి మండలంలో ఏపీజేపీఎస్ యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు.యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన వెల్దుర్తి మండల కమిటీ నాయకులకు, సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు.జర్నలిస్టుల ఐక్యతే మన బలం.. జర్నలిస్టుల సంక్షేమమే మన లక్ష్యం!మీ అందరి సహకారం, ఐకమత్యం, అంకితభావం ఏపీజేపీఎస్ యూనియన్ అభివృద్ధికి మరింత బలాన్ని చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తున్నాం.

# మూగజీవాలపై కక్ష సాధింపా? పెంపుడు కుక్కపై కత్తితో దాడి చేసిన ఘటనపై సంజీవుడు ఆవేదన



**వ్యక్తిగత కక్షలు ఉంటే నాతో తేల్చుకోండి.. మూగజీవాలను హింసించవద్దు: బోయ సంజీవుడు విజ్ఞప్తి**

**డోన్ - నంది పత్రిక అక్టోబర్ 11** డోన్ మండలం ధర్మవరం గ్రామంలో పెంపుడు కుక్కపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తన పెంపుడు కుక్కపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని గ్రామానికి చెందిన బోయ సంజీవుడు ఆవేదన వ్యక్తం చేశారు. మూగజీవాలపై ఇలాంటి దాడులకు పాల్పడటం అమానుషమని పేర్కొంటూ గ్రామ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

**చిన్నప్పటి నుంచే కుక్కలపై ప్రేమ..** తనకు ఊహ తెలిసినప్పటి నుంచే కుక్కలంటే ఎంతో ప్రేమ, అభిమానం ఉందని బోయ సంజీవుడు తెలిపారు. కుక్కలను కేవలం జంతువులుగా కాకుండా కుటుంబ సభ్యుల్లా చూసుకుంటానని పేర్కొన్నారు. ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న తన కుక్కపై కత్తితో దాడి జరగడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మవరం గ్రామంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం బాధాకరమన్నారు.

**కక్షలు ఉంటే నాపై చూపించండి..** తనపై ఎవరికైనా వ్యక్తిగత కక్షలు, విభేదాలు ఉంటే వాటిని తనతోనే తేల్చుకోవాలని సంజీవుడు కోరారు. తనపై ఉన్న కోపాన్ని అమాయకమైన మూగజీవాలపై చూపించడం సరైన పద్ధతి కాదన్నారు. తాను గ్రామంలోని ప్రజలతో స్నేహభావంతో ఉంటానని, తనకు శత్రువులుగా భావించే వారికి సైతం మంచి చేయాలనే మనస్తత్వం తనదని పేర్కొన్నారు.ఎవరితోనైనా ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా తనతో మాట్లాడాలని, అంతేకానీ మూగజీవాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడవద్దని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.



**మూగజీవాల పట్ల క్రూరత్వం తగదు..** మాట్లాడలేని జంతువులను హింసించడం ఎంతమాత్రం సమంజసం కాదని సంజీవుడు అన్నారు. మనుషుల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, అమాయకమైన జంతువులను బాధలకు గురిచేయడం మానవత్వం అనిపించుకోదని పేర్కొన్నారు. తన పెంపుడు కుక్కపై జరిగిన దాడి తనను తీవ్ర మనోవేదనకు గురిచేసిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామ ప్రజలు చొరవ తీసుకోవాలని కోరారు. మూగజీవాల పట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనకు బాధ్యులెవరో గుర్తించి, ఇలాంటి చర్యలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత విభేదాలకు మూగజీవాలను బలి చేయవద్దని, తన పెంపుడు కుక్కకు ఎలాంటి హాని కలిగించవద్దని బోయ సంజీవుడు మరోసారి స్పష్టం చేశారు.

# బనగానపల్లి జనసేన కోఆర్డినేటర్ గా గుర్రప్ప




**బనగానపల్లె అక్టోబర్ 11 నందిపత్రిక** దొడియం గుర్రప్పను బనగానపల్లె జెనసేన పార్టీ కో ఆర్డినేటర్ గా పార్టీ సమన్వయ కర్త నియమించారు.ఈ నేపథ్యంలో ఆదివారం సమన్వయ కర్త మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రాజకీయ అనుభవంతో ఆయన మార్గదర్శకంలో నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల ఘన విజయం సాధించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు . నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినందుకు జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# కర్నూలు నగర ప్రజల సొంతింటి కల నెరవేరేనా,,,,సిపిఐ




**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఏడవ రోజు కర్నూలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందుదీక్షలు కొనసాగాయి ఈ కార్యక్రమానికి నగర కార్యవర్గ సభ్యులు ఎం బీసన్న అధ్యక్షత వహించగా ఈ దీక్షా శిబిరానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు భాస్కర్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రామాంజనేయులు నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరం గడుస్తున్నా రెండు సెంట్లు స్థలం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని పేద బడుగు బలహీనవర్గాల ప్రజలు తమకు ఆస్తులు అంతస్తులు లేకపోయినా తలదాచుకోవడానికి సొంతిల్లు ఉంటే చాలు అనుకొని జీవనం గడుపుతారు పేదోడి ఆశలు అవకాశం గా తీసుకున్న కూటమి ప్రభుత్వం అడగకపోయినా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు అదేవిధంగా స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం కింద ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలను మరిచి వారి ఆశలపై నీళ్లు చల్లడమే కాకుండా భవన నిర్మాణంలో అవసరమైన స్టీలు సిమెంటు ఇసుక ఇటుక పై ధరలు పెంచి వాళ్ళ వెన్ను విరచడం జరిగింది అదేవిధంగా రాజకీయ లబ్ధి కోసం బడా కార్పొరేట్ సంస్థలకు వారి రాజకీయ మిత్రులకు ఎకరాలు ఎకరాలు తక్కువ ధరలకు విక్రయించడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు కేవలం కార్పొరేట్ వ్యక్తులు మీ రాజకీయ అనుచరులు మిత్రులు ఓట్లు వేస్తే మాత్రమే మీరు సీఎం అయ్యారా ? లేక పేద బడుగు బలహీన వర్గాల ఆంధ్ర ప్రజలు ఓట్లు వేస్తే సీఎం అయ్యారా ఒకసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిందిగా వారు కోరారు, రాయలసీమ ప్రాంతం ముఖ్యమంత్రులను రాష్ట్ర పతులను ప్రధానిని అందించింది రాయలసీమ సింహద్వారం అయిన కర్నూలు జిల్లాకు ఏ ముఖ్యమంత్రి అయిన మొండి చేయి చూపించడం జరిగింది. అందులో భాగమే సొంతింటి కల నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు విమర్శించారు రాయలసీమ ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రులు ఇవ్వడమే కాకుండా ఇంకొక విషయాన్ని కూడా ఇవ్వడం ఆంధ్ర ప్రజానీకానికి ముఖ్యంగా రాయలసీమ కర్నూలు జిల్లాకు తెలుసునని ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీ పథకాలను పేదోడి సొంతింటి కలనెరవేర్చకపోతే కర్నూలు జిల్లా ప్రజలకు తిరిగి ఇవ్వడం కూడా తెలుసని అదేమిటంటే హామీలు, సొంతింటి నెరవేర్చేంతవరకు పోరాటం చేయడం అదేవిధంగా వచ్చేటువంటి స్థానిక సంస్థల ఎలక్షన్ లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతారని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ శ్రీనివాసులు సిపిఐ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్, అన్వర్, నల్లన మరియు నగర నాయకులు చంద్ర రాజేశ్వరరావు కాలనీ నాయకులు అశోక్ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు రూ. 7,84,332/- అక్షరాల ఏడు లక్షల ఎనభై నాలుగు వేల మూడు వందల ముప్పై రెండు రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేశారు చెక్కులను తీసుకున్న లబ్ధిదారులు సీఎం నారా చంద్రబాబు నాయుడు కి డి.విష్ణువర్ధన్ రెడ్డి కి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కి ధన్యవాదాలు తెలిపారు.

**లబ్ధిదారుల పేర్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలు**

1. కిరణ్ కిరణ్ కుమార్ (ఎ.తాం(డ్రపాడు)26500/-
2. దర్గయ్య యాదవ్ (సంఘాల)79.442/-
3. పల్లొద్ది కరుణ (పోలకల్) 31.187/-
4. గొల్ల జ్యోతి (సంగాల)99.734/-
5. పింజారి సాలేహా (గూడూరు) 91.128/-
6. పోలకల్ సుభాన్ (ప్యాలకుర్తి)30.000/-
7. సయ్యద్ అలీమ్ భాష (పోలకల్) 40500/-
8. కప్పు మల్లికార్జున (రేమట) 61771/-
9. సిల్లి ఆశాబి (బాలాజీ నగర్) 48734/-
10. భీమేశ్వర్ రెడ్డి (సుంకేసుల) 1.05.343/-
11. తేజ పవన్ కుమార్ (గార్గేయాపురం) 30584/-
12. చంద్రశేఖర్ (కోడుమూరు) 47000/-
13. పుల్లయ్య (మాస మసీదు) 76409/-
14. షేక్ తోఫిక్ (పసుపుల) 16000/- మాకు సహాయం చేసిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నరసింహ స్వామి ఆలయంలో స్వాతి వేడుకలు.

**బనగానపల్లె,** రవ్వలకొండపై వెలసిన, శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానం నందు,12.10.2026 సోమవారం, అంటే స్వాతి వేడుకలు జరుగునని, దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ధర్మకర్త, నిర్వాహ కర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు అయినటువంటి బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు.ఈ రోజు ఉదయం నుండి సుప్రభాత సేవలతో మొదలై, తులసీదళాలతో అర్చనలు, అభిషేకాలు, ఆకు పూజ మరియు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. కావున భక్తాదులు వచ్చి స్వామివారి సేవలో పాల్గొని, స్వామి ఆశీస్సులు పొందగలరని ఆయన తెలిపారు. ఈ దేవస్థానము నందు ఉండి లేదు, దక్షిణ లేదు మరియు చందాలు లేవు, అని ఆయన తెలియజేశారు.

# 70 మ్యూల్ అకౌంట్లతో సైబర్ మోసాలు.. హైదరాబాద్‌లో ఇద్దరి అరెస్ట్

సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్లు) సరఫరా చేస్తూ భారీ మోసాలకు సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు అందించిన సుమారు 70 మ్యూల్ అకౌంట్ల ద్వారా దేశవ్యాప్తంగా 450 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని, వీటిలో రూ.60 నుంచి 70 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని పోలీసులు ఆదివారం వెల్లడించారు. రామాంతపూర్‌కు చెందిన గుమ్మ రమేశ్ (39), ముదిరె అనిల్ (19) అనే ఇద్దరిని నిందితులుగా గుర్తించారు. ఫేస్‌బుక్ ద్వారా పాత రూపాయి నోట్లకు రూ.45 లక్షలు ఇస్తామని నమ్మించి, ఓ బాధితుడి నుంచి రూ.7,93,351 వసూలు చేసిన మోసంపై అందిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో భాగంగా దర్యాప్తు చేయగా ఈ భారీ నెట్‌వర్క్ గుట్టు రట్టయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66జ, 66ఇ లతో పాటు బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# ప్యాలకుర్తి గ్రామంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజక వర్గం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.11,085 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో భాగంగా కోడుమూరు నియోజకవర్గంలోని కోడుమూరు మండలం, బెళగల్ మండలం, గూడూరు మండలాలకు 7 కోట్ల 65 లక్షలతో గ్రామీణ రహదారులు, మౌలిక వసతుల తదితర పనులకు శ్రీకారం చుడుతున్నారు.ఇందులో భాగంగా ప్యాలకుర్తి గ్రామంలో 28 లక్షలతో సీసీ రోడ్ భూమి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ డి ఈ కర్రెన్న ,కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామ కృష్ణా రెడ్డి ,ఉగాది వెంకటేశ్వర్లు, విజయ్ యాదవ్, రాఘవేంద్ర యాదవ్ ,అభ్రోజ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి





## దేవసాని ఆదిత్య రెడ్డి

**బద్వేల్, అక్టోబర్ 11 (నంది పత్రిక):** బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా సేవాదళ అధ్యక్షుడు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన బద్వేల్ మండలం చింతల చెరువు పంచాయతీకి సంబంధించిన పార్టీ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బుచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు బాయనపల్లె ఎస్సీ కాలనీలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కళ్యాణ మండపం వరకు ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఐడీ కార్డులను ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, దేవసాని ఆదిత్య రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవసాని ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు మున్సిపాలిటీలోనూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తన తండ్రి డి.సి. గోవిందరెడ్డి 25 ఏళ్లుగా ప్రజా జీవితంలో కొనసాగుతూ ఒకసారి ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా సేవలందించారని తెలిపారు. పార్టీ బలోపేతానికి, పార్టీ అభ్యర్థుల విజయానికి నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. తాను కూడా గత ఐదారు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి సమస్య ఎదురైనా తనను ఫోన్ ద్వారా లేదా బద్వేల్ పోరుమామిళ్లలోని పార్టీ కార్యాలయాల్లో నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించడమే లక్ష్యంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని దేవసాని ఆదిత్య రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జాతీయ ఆహార నూనె గింజల పథకం కింద ఉచిత వేరుశెనగ విత్తనాల పంపిణీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో జాతీయ ఆహార నూనె గింజల పథకం కింద రైతులకు ఉచిత వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, సాగు ఖర్చులను తగ్గించడం, వ్యవసాయ ఉత్పత్తిని పెంపొందించడం వంటి అంశాలపై ఈ పథకం ప్రాధాన్యతను వివరించారు. రైతులు నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన రైతులకు చేరువ చేయడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వేరుశెనగ సాగు చేసే రైతులకు ప్రోత్సాహం లభించడంతో పాటు, నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

**అనంతరం 50 % రాయితీతో పెస్టిసైడ్ మందులు అందజేశారు.** ఈ కార్యక్రమం లో ఏ డి ఏ దస్తగిరి రెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రవి ప్రకాష్, కోడుమూరు మండల కన్వీనర్ రామ కృష్ణా రెడ్డి, టీడీపీ నాయకులు ఉగాది వెంకటేశ్వర్లు, విజయ్, రాఘవేంద్ర యాదవ్, అభ్రోజ్, రైతులు, అగ్రికల్చర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# సావిశెట్టిపల్లిలో బీజేపీ 'మన ఊరు - మన జెండా' అట్టహాసం: స్థానిక పోరులో క్లీన్ స్వీప్ లక్ష్యం



## సురేష్ నాయుడు ఆధ్వర్యంలో..బిజెపి యువ మోర్చా రాష్ట్ర నాయకులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహణ

## కూటమి భాగస్వామ్యంతో ప్రతి స్థానంలోనూ పోటీకి సిద్ధమన్న శ్రేణులు

**కాశినాయన, అక్టోబర్ 11 (నంది పత్రిక ):** వైఎస్సార్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండలం, సావిశెట్టిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన 'మన ఊరు - మన జెండా' కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా, శ్రేణుల ఉత్సాహం నడుమ నిర్వహించబడింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి నుంచి పార్టీ పునాదులను పటిష్టం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సురేష్ నాయుడు నేతృత్వంలో నిర్వహించగా,బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి, నినాదాలతో హోరెత్తించారు. అనంతరం గ్రామ కూడలిలో బీజేపీ పతాకాన్ని అగ్రనేతలు ఘనంగా ఆవిష్కరించారు. ఈ వేదికకు ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టి శ్రీనివాసులు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు బిజివేముల నారాయణరెడ్డి విచ్చేసి కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు.సభలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ, త్వరలో జరగబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీ మరుక్షణ పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాల ప్రకారం కాశినాయన మండలంలోని కొన్ని స్థానాల్లో కాదు... ప్రతి గ్రామం, వార్డు, ఎంపీటీసీ స్థానాల్లోనూ పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధంగా ఉన్నాయని ప్రకటించారు. మండలంలో బీజేపీకి బలమైన క్షేత్రస్థాయి యంత్రాంగం ఉందని, ప్రజాదరణ కలిగిన అభ్యర్థులను రంగంలోకి దింపి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే (టీడీపీ) కూటమి భాగస్వామ్యంతో మండలంలోని అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగురవేస్తామని స్పష్టం చేశారు.

### కేంద్ర నిధులతోనే గ్రామాల సమగ్ర వికాసం: ఒట్టి శ్రీనివాసులు

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం గ్రామీణ స్వపరిపాలనకు, మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామ పంచాయతీలకు నేరుగా కోట్ల రూపాయలు మంజూరవుతున్నాయని, వాటి వల్లే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, ఎల్ఈడీ వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థల విస్తరణ సాధ్యమవుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్, జల జీవన్ మిషన్ వంటి చారిత్రక పథకాలను గ్రామాల్లోని ప్రతి గడపకూ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని చెప్పారు.కార్యక్రమ నిర్వాహకులు సురేష్ నాయుడు మాట్లాడుతూ, సావిశెట్టిపల్లి గ్రామంలో బీజేపీకి ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభిస్తోందని, గ్రామ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.

### యువతరం మార్పునకు నాంది పలకాలి: బుసిరెడ్డి మనోహర్ రెడ్డి

బీజేవైఎం రాష్ట్ర సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లోని యువత బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల స్వయం సమృద్ధి కోసం యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన స్టార్టప్ పథకాలు, ముద్ర రుణాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామీణ యువత సొంత కాళ్లపై నిలబడేలా పార్టీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

### రైతులకు అండగా మోదీ సర్కార్: అశోక్ కుమార్ రెడ్డి

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి ప్రసంగిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, సూక్ష్మ సేద్యానికి సబ్సిడీలు, పంటల బీమా వంటి అనేక సంస్కరణలతో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మారుస్తున్నారని పేర్కొన్నారు.జ సావిశెట్టిపల్లి పరిసర ప్రాంత రైతాంగానికి సాగునీరు, ఎరువులు, విత్తనాల సమస్యల రాకుండా బీజేపీ శ్రేణులు నిరంతరం అండగా నిలుస్తాయని హామీ ఇచ్చారు. మండల అధ్యక్షుడు బిజివేముల నారాయణ రెడ్డి మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని బూత్ కమిటీలను బలోపేతం చేసి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓ బి సి ఎల్ ఎ వన్ బిజివేముల భాస్కర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎదురు భాస్కర్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎదురు నాగార్జున రెడ్డి, బిజెపి బద్వేల్ రూరల్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, గ్రామ స్థాయి నాయకులు, ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, యువకులు మరియు మహిళలు విశేషంగా పాల్గొన్నారు.



# మహానంది పుణ్యక్షేత్రానికి భృంగి వాహనం విరాళం



**మహానంది అక్టోబర్ 11 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవాల్లో వినియోగించేందుకు భక్తులు భృంగి వాహనాన్ని విరాళంగా అందజేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌కు చెందిన అమరేంద్ర, లక్ష్మీప్రభ వారి కుటుంబ సభ్యులు,ఆలయానికి విచ్చేసి, సుమారు 3 లక్షల విలువ చేసే వాహనాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డిలకు అందజేశారు.ఈ వాహనాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో టేకు కర్రతో చేయించి, దానికి ఇత్తడి తొడుగును వేయించారు.దాతలను ఈవో, చైర్మన్ అభినందించి,స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు, వేదపండితులు వేదఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

## కమిషనర్ ఎం.జయకృష్ణ



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 11 నంది పత్రిక** నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ, ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో అక్టోబర్ 12 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# జయహో బిసి టిడిపి నినాదం

## బీసీలకు రిజర్వేషన్లను 27 శాతానికి తగ్గించిన వైసిపి

## టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి



**కర్నూలు సిటీ నంది పత్రిక** టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలకు పెద్దపీట వేసిందని బీసీ రిజర్వేషన్లను 27 శాతానికి వైసిపి తగ్గించినా టిడిపి 34 శాతానికి రిజర్వేషన్లు పెంచి ఇస్తుందని టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మాధవి నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బి సి నాయకుల ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి బీసీల సమీక్ష సమావేశం నిర్వహించారు. పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధిష్టానం పార్టీ పరంగా అమలుచేయనున్న 34శాతం బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక చైతన్యంతోనే... గొడ్డలిపార్టీ రాజకీయ ప్రస్థానానికి ముగింపు పలకాలని పిలుపునిచ్చారు ఆవిర్భావం నుంచి బీసీలు టీడీపీ పక్షాన నిలవడాన్ని జగన్ భరించలేకపోతున్నాడని తెలిపారు 16,800 స్థానిక సంస్థల పదవుల్ని బీసీలకు దక్కకుండా చేసిన బీసీ ద్రోహి జగన్ అని అన్నారు జగన్ అడ్డుకోకుంటే, బీసీలకు ప్రభుత్వ రిజర్వేషన్లే అమలయ్యేవి అన్నారు జీవోల ద్వారా కూటమి ప్రభుత్వం బీసీలకు సముచిత రాజకీయ ప్రాధాన్యం కల్పించేది ఐదేళ్లు బీసీల్ని అన్నివిధాల అణచివేసిన జగన్ వైసీపీనేతలు, ఇప్పుడు వారి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ లు రామాంజనేయులు, గంజాయి నాగముని, రామ గిడ్డయ్య, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, పియు మాదన్న, జవ్వాజి గంగాధర్ గౌడ్, కాసాని మహేష్ గౌడ్, రాంబాబు, నన్నూరు విశ్వేశ్వర రెడ్డి, విజయుడు, సొసైటీ చైర్మన్ లు పర్ల శేఖర్, ఈవీ రమణ, నంద్యాల పార్లమెంట్ ట్రెజరర్ మహబూబ్ భాష, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఎన్వీ రామకృష్ణ,లాయర్ బాబు, శైలజ యాదవ్, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా వేళ సైబర్ మోసాలు, నకిలీ ఈ-చలాన్ ఏపీకే ఫైల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## - దసరా సెలవుల్లో ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** దసరా పండుగ, సెలవుల నేపథ్యంలో సైబర్ మోసాలు, నకిలీ ఈ-చలాన్ ఏపీకే ఫైల్స్, ఇళ్ల దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వాహనాలపై ట్రాఫిక్ ఈ-చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయంటూ వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా వచ్చే గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వాటి ద్వారా పంపే ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయవద్దని హెచ్చరించారు.పోలీసు శాఖ తరపున ఈ-చలాన్ల పేరుతో ఎలాంటి ఏపీకే ఫైల్స్ పంపబడవని స్పష్టం చేశారు.చలాన్ వివరాలను అధికారిక ఈ-చలాన్ పోర్టల్‌లో మాత్రమే తనిఖీ చేసుకోవాలని సూచించారు.సోషల్ మీడియాలో వచ్చే 'దసరా బిగ్ సేల్', ఆకర్షణీయమైన ఫెస్టివల్ ఆఫర్ల లింకులను నమ్మవద్దని, వాటిపై క్లిక్ చేసి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు నమోదు చేయవద్దని తెలిపారు.తెలియని ఏపీకే ఫైల్స్‌ను ఇన్‌స్టాల్ చేయడం వల్ల మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కొనుగోళ్ల కోసం అధికారిక యాప్‌లను మాత్రమే వినియోగించాలని సూచించారు.దసరా సెలవుల్లో ఊళ్లకు వెళ్లేవారు ఇళ్లలో నగదు, బంగారు ఆభరణాలు ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని, నాణ్యమైన తాళాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఊళ్లకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ . సైబర్‌క్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు.

# వైభవంగా అహోబిలంలో నవరాత్రి ఉత్సవాలు

## మొదటి రోజు తిరుమంజన సేవ

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారికి పవిత్ర జలాలతో, వేదమంత్రోచ్చారణల నడుమ తిరుమంజన సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా జరిగిన ఈ దివ్య సేవను భక్తులు దర్శించి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అహోబిల క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి దివ్య దర్శనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో భక్తులలో భక్తిభావం వెల్లివిరిసింది.





# వైసీపీని వీడి టిడిపిలో చేరిన 30 కుటుంబాలు

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గౌరు చరిత వెంకటరెడ్డి దంపతులు



**కర్నూలు సిటీ నంది పత్రిక** ఓర్వకల్లు మండల కేంద్రానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి ఎమ్మెల్యే గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. కల్లూరు అర్బన్ మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీరందరికీ గౌరు దంపతులు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు పార్టీ లో చేరినవారు ఆశు భాష, పి షేక్షా వలీ, ఆంజనేయ ప్రసాద్, వెంకటేశ్వర్లు, కే బాలకృష్ణ, చరణ్, స్వాములు, సురేశ్, గణేష్, మహేశ్, లావణ్య, రేణుక, మహేశ్వరి, వెంకటేశ్వరి, మా భాష, పి మదర్ బి, ఇంతియాజ్, మొల్ల మహబూబ్ భాష, సామ్యూల్, నాగయ్య, శశ భాష, పెద్ద పుల్లయ్య, ఆదాము, మోహన్, నజీర్, మోహన్, మధు చేరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, రామ భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యేసోబు, ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ గంజాయి నాగముని తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరంలోనూ కూటమి సత్తా చాటుదాం!

**--రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులదే విజయం**

**--నాయకులు, కార్యకర్తలు ఒకే కుటుంబంలా పనిచేయాలి**

**---అఖిలమ్మ అంటేనే ఆళ్లగడ్డ అడ్డా.. ఇది కూటమి గడ్డ**

**--చిట్టచివరి ఎకరాకూ పోలవరం జలాలు: కేంద్రం సంపూర్ణ సహకారం**

**--ఆళ్లగడ్డ ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అభిరుచి మధు.**





**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** :రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సత్తా ఏంటో మరోసారి చాటి చెప్పాలని, కూటమి అభ్యర్థులను అత్యుత్తమ మెజార్టీతో గెలిపించుకుందామని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ అభిరుచి మధు పిలుపునిచ్చారు. ఆదివారం ఆళ్లగడ్డలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అభిరుచి మధు మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తితో స్థానిక సమరానికి సమాయత్తం కావాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**ఆళ్లగడ్డ అఖిలమ్మ అడ్డా కూటమి గడ్డ..** ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎన్డీఏ కూటమికి కంచుకోట అని డాక్టర్ అభిరుచి మధు అభివర్ణించారు. "అఖిలమ్మ అంటేనే ఆళ్లగడ్డ అడ్డా.. ఇది కూటమికి గడ్డా" అని ఆయన ఉద్ఘాటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలంతా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి అడుగులు వేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ కూటమి అభ్యర్థుల విజయానికి అహర్నిశలు కృషి చేసి, విపక్షాలకు స్థానం లేకుండా చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**రైతు బాంధవుడు ప్రధాని మోదీ** భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ 'అన్నపూర్ణ' అని "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.. రాష్ట్రం బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నిజమైన రైతు బాంధవుడని, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా నిధులు మంజూరు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దానికంటే మిన్నగా, అడగనన్ని నిధులను ప్రధాని మోదీ ఇస్తున్నారని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఆయకట్టులోని చిట్టచివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తున్నారని , తద్వారా రాష్ట్రం మొత్తం సస్యశ్యామలం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మైలేరి సురేఖకు, మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లకు లకు శుభాకాంక్షలు తెలిపారు. దళారి వ్యవస్థ లేకుండా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కు సూచించారు



# తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో అంగరంగ వైభవంగా జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవాలకు నాందిగా అర్చకులు వైఖానస ఆగమ ప్రకారం ఈ ఘట్టాన్ని నిర్వహించారు. ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని శ్రీవారిని ప్రార్థిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.అంకురార్పణ కార్యక్రమానికి ముందుగా, శ్రీవారి సేనాధిపతి అయిన విష్వక్సేనుల వారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లుగా ఈ కార్యక్రమాన్ని భావిస్తారు. అనంతరం యాగశాలలో అంకురార్పణ క్రతువును అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్‌తో పాటు పలువురు అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

**అంకురార్పణ విశిష్టత**

వైఖానస ఆగమంలో అంకురార్పణకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఉత్సవాలు ప్రారంభమయ్యే ముందు శుభసూచకంగా విత్తనాలు మొలకెత్తించడాన్నే అంకురార్పణ అంటారు. జ్యోతిషశాస్త్రం ప్రకారం, చంద్రుడిని సస్యకారకుడిగా పరిగణిస్తారు. అందుకే సూర్యాస్తమయం తర్వాత, చంద్రుని సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా వైఎస్ఆర్‌సీపీ సమరశంఖం

## నంద్యాల జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు కాటసాని రామభూపాల్ రెడ్డి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, నాయకులు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై సమీక్షించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ చల్లా మధుసూదన్ రెడ్డి , మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి , నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాష , నియోజకవర్గ ఇన్చార్జిలు కాటసాని రామిరెడ్డి , శిల్ప చక్రపాణి రెడ్డి , దారా సుధీర్ , వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ,మాజీ మేయర్ బి వై రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానంలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు



**బనగానపల్లె అక్టోబర్ 11నందిపత్రిక** మండలంలోని టంగుటూరు గ్రామ పొలిమేరలో కొలువై ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఉత్సవాలను 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. అమ్మవారి ఆశీస్సులు భక్తులందరికీ లభించాలనే సంకల్పంతో పది రోజులపాటు ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించేలా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజూ పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టనున్నారు. అలాగే రాత్రి వేళల్లో భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు.దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం, ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు ఈ పవిత్ర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరుతున్నారు.శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానంలో నిర్వహించనున్న ఈ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు గ్రామ పెద్దలు, భక్తులు సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకుని, పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# బాలికల హక్కులను కాపాడాలి.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత



**కర్నూల్ సిటీ నంది పత్రిక** బాలికల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, లింగ అసమానతలు, విద్యా, పోషకాహారం, వివాహాలు, బాలికల చట్ట పరమైన హక్కులపై అవగాహన పెంపొందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. ఆదివారం సాయంకాలం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. జిల్లా మహిళ అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న విద్యా పోషణ చట్టపరమైన వైద్య సంరక్షణ రక్షణ హింస బలవంతపు బాల్య వివాహాలపై వివక్షత వంటి వాటిపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో మహిళ నాయకులు భాగ్యలక్ష్మి, కర్రెమ్మ, చిట్టెమ్మ నాగమద్దమ్మ మీనాక్షి దానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు గౌరవం

## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

**కర్నూలు సిటీ నంది పత్రిక** పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసే నాయకులు కార్యకర్తలే గట్టి పునాదులని వారి గుర్తింపు గౌరవమే ప్రధానమని వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు ఆదివారం కల్లూరు అర్బన్ 26వ వార్డు మాజీ కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టకాలంలోనూ అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ గుర్తింపు కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే పునాదులని, వారి సేవలు, కృషి ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, కల్లూరు అర్బన్ 26, 27 వ వార్డు నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం పనిచేయాలి..

# స్వార్థ ప్రయోజనాలకు దూరంగా ఉండాలి!

## వెల్దుర్తిలో ఏపీజేపీఎస్ మండల కార్యాలయం ప్రారంభం జర్నలిస్టుల హక్కులు, గౌరవం, రక్షణే సంఘం ప్రధాన లక్ష్యం: రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శివరామయ్య ఆచారి

**కర్నూలు సిటీ నందిపత్రిక** జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల కోసం పనిచేయాలని, స్వార్థ ప్రయోజనాలకు దూరంగా ఉంటూ వృత్తి విలువలను కాపాడాలని వెల్దుర్తి సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ సూచించారు. ఆదివారం వెల్దుర్తి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి (ఏపీజేపీఎస్) మండల కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. అనంతరం సంఘం జెండాను ఆవిష్కరించి, వెల్దుర్తి మండల కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వెల్దుర్తి ప్రాంతంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు అందిస్తూ సహకరించాలని జర్నలిస్టులను కోరారు. వార్తల సేకరణలో వాస్తవాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వెల్దుర్తిలో ఏపీజేపీఎస్ మండల కమిటీని ఏర్పాటు చేసి కార్యాలయాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘానికి బలంఅనంతరం ఏపీజేపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శివరామయ్య ఆచారి మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా సంఘం శాఖలను ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. వెల్దుర్తి మండల కమిటీ నాయకులు, సభ్యులు అంకితభావంతో పనిచేస్తూ సంఘం అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్న, పెద్ద అనే తేడాలు లేకుండా జర్నలిస్టులందరూ ఒక్కటేననే భావనతో సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడమే ఏపీజేపీఎస్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్య ఎదురైనా వారి పక్షాన నిలబడి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐకమత్యంతో ముందుకు సాగితేనే హక్కుల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. డోన్ నుంచి వెల్దుర్తికి బైక్ ర్యాలీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముందు డోన్ నుంచి ఏపీజేపీఎస్ సభ్యులు బైక్ ర్యాలీగా వెల్దుర్తికి చేరుకున్నారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం జరిగిన సమావేశంలో సంఘం బలోపేతం, జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పాల్గొన్న నాయకులు, సభ్యులు ఈ కార్యక్రమంలో ఏపీజేపీఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, కోశాధికారి జయాకర్, సహాయ కార్యదర్శి ప్రసాద్, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి యాగంటి, లీగల్ అడ్వైజర్ శివరామకృష్ణ, డోన్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు జెర్మియా, కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగన్న గౌడ్, ఉమ్మడి జిల్లా జర్నలిస్టుల స్పోర్ట్స్ జిల్లా చైర్మన్ చిరంజీవి, డోన్ ఏపీజేపీఎస్ నాయకులు ఎన్. శ్రీనివాసులు, సురేంద్ర, సునీధర్ వెల్దుర్తి మండల అధ్యక్షుడు రాజు, గౌరవాధ్యక్షుడు ఖాజా హుస్సేన్, అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి మౌలాలి, కమిటీ సభ్యులు, బేతంచర్ల అధ్యక్షుడు మద్దిలేటి స్వామి, రఫీ, బాలశేఖర్‌తో పాటు ఏపీజేపీఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా వెల్దుర్తి కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి వారి దేవస్థానంలో ప్రధమ శరన్నవ రాత్రి ఉత్సవము.

### శ్రీ ఆది అక్ష్మీ దేవి అవతారంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు.



**బేతంచెర్ల అక్టోబర్ 11 ( నంది పత్రిక ).** దసరా శరన్నవ రాత్రుల మహోత్సవంలో భాగంగా, శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి ఎం. రామాంజనేయులు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య పర్యవేక్షణలో జరిగాయి. ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితులు, అర్చక స్వాములు, మరియు భక్తులు అతిశయంగా మరియు ఘనంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ పరాభావ నామ సంవత్సరం ఆశ్వయుజ మాసం పాడ్యమి ఆదివారం (11-10-2026) దేవస్థానంలో గోపూజ మరియు భగవదాజ్ఞ శుభ కార్యానికి ప్రారంభంగా గోపూజ నిర్వహించి, భగవదాజ్ఞ తీసుకోవడం జరిగింది. విశ్వక్సేనారాధన & పుణ్యాహవచనం-పవిత్రమైన పుణ్యాహవచన పూజలు నిర్వహించబడ్డాయి. పంచగవ్యప్రాశనం & అంకురార్పణం, యాగశాల ప్రవేశం, రుత్వి గ్వరణ, రక్షాబంధనం మరియు అంకురార్పణం కార్యక్రమాలు జరిగాయి. యాగశాల కార్యక్రమాలు- పాలికా పాత్రస్థాపన, అర్చనము, శ్రీ ఆదిలక్ష్మీ దేవి అలంకారములో ధ్వజ & కుంభ ఆహ్వానములు, ఆరాధన, అగ్నిప్రతిష్ఠ మరియు చతుస్థానార్చన నిర్వహించ బడ్డాయి. అమ్మవారి అలంకారం- ఆదివారం అమ్మవారు 'శ్రీ ఆదిలక్ష్మి దేవి' అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. సేవలు & వాహన - సహస్ర దీపాలంకరణ సేవల మధ్య, శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన మరియు ఘనంగా వాహన సేవా కార్యక్రమాలు దేవస్థానం నందు నిర్వహించడం జరిగాయి.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





## ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేక చొరవ ఆళ్లగడ్డ పట్టణ అభివృద్ధికి రూ.21 కోట్ల నిధులు. సమస్యల పరిష్కారానికి హామీ. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో ముస్లిం మైనారిటీ సోదరుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గతంలో ఆళ్లగడ్డ పట్టణంలోని మసీదు సమీపంలో ఉన్న ఈద్గా, ఖబరస్తాన్‌ను సందర్శించిన సమయంలో సమాధుల వద్ద మట్టి కుంగిపోవడంతో మృతుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఈ సమస్యను పరిష్కరిస్తానని గతంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముస్లిం సోదరులకు హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఆమె తన సొంత నిధులతో మట్టి తోలించి అవసరమైన పనులు పూర్తి చేయించారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తి కావడంతో ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

అదేవిధంగా మసీదు కాంపౌండ్ వాల్ నిర్మాణం, అంతర్గత రహదారి ఏర్పాటు వంటి సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఇమామ్‌లకు అనుకూలమైన స్థలంలో నివాస కాలనీ ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిపై ఇప్పటికే సంబంధిత అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉంటే ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ పట్టణం, మండల పరిధిలోని మసీదులకు అవసరమైన కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కోసం సుమారు రూ.2 కోట్ల నిధుల మంజూరుకు సంబంధించి సమాచారం అందిందని, దీనిపై మరోసారి అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. ఆళ్లగడ్డ పట్టణ అభివృద్ధికి రూ.21 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ నిధులతో పట్టణంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ సహకారంతో ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, జిల్లా స్థాయిలోనే అభివృద్ధిలో ఆళ్లగడ్డ ను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష, తాలూకా ప్రైవేట్ పాఠశాల సంఘం నాయకులు అమీర్ భాష, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు కొలువు



**వెలుగోడు అక్టోబర్ 11 నంది పత్రిక:** దుర్గా భవాని ఉత్సవ కమిటీ వెలుగోడు వారి ఆధ్వర్యంలో పట్టణంలోని చెన్నకేశవస్వామి పెద్ద దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆలయానికి తరలివచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. హిందూ సంప్రదాయంలో బాలా త్రిపుర సుందరి దేవి రూపానికి విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. బాలా త్రిపుర సుందరి అమ్మవారిని ఆరాధించడం వల్ల జ్ఞానం, శక్తి, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. నవరాత్రి రోజుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో దర్శించుకోవడం భక్తులకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది. దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రానున్న రోజుల్లో అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తెదేపా నుండి వైసీపీలో చేరిక

### మున్సిపాలిటీలో వైకాపా జెండా ఎగర వేస్తాం. మాజీ ప్రభుత్వ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆళ్లగడ్డలో వైకాపా జెండా ఎగరవేస్తామని మాజీ శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మాజీ శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పలువురు టిడిపిలో నుండి వైసీపీలో చేరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి గుత్తి రంగయ్య యాదవ్ 13వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మల్లీశ్వరి, సంజీవ దంపతులు రాజు దూదేకుల గిరిబాబు కూరగాయల శ్రీను ఎల్లాలు సుధీర్ వారితోపాటు పలువురు వైకాపాలో చేరారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో వైకాపా జెండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ ఎస్.వి జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహా రెడ్డి, డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి యాదవాడ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీసీల అభ్యున్నతికి కృషి చేసిన చరిత్ర టిడిపికే దక్కుతుంది

## ఎమ్మెల్యే ఎమ్మెల్యే అఖిలప్రియ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ, ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** బీసీల రాజకీయ సాధికారతకు, వారి సమగ్రాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లతో టిక్కెట్లు కేటాయించి వారికి సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. ఆదివారంనియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ముఖ్యమైన బీసీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ. బీసీల రాజకీయ అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన చరిత్ర ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. 1987లో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టి, 1995లో వాటిని 34 శాతానికి పెంచిన ఘనత ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా టీడీపీదేనని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, బీసీలకు దక్కాల్సిన రాజకీయ హక్కులను మరియు ప్రాతినిధ్యాన్ని అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారు దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు. మరోవైపు, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు తెరవెనుక చేస్తున్న కుట్రలను, వారి నిత్య విద్రోహ, బీసీ వ్యతిరేక వైఖరిని ఆమె తీవ్రంగా ఎండగట్టారు. ఎన్నికల్లో బీసీ వర్గాలకు అన్యాయం చేయాలని చూస్తున్న వైఎస్సార్‌సీపీ కుట్రలను ప్రజలందరూ గమనిస్తున్నారని, ఆ పార్టీకి బీసీల సంక్షేమంపై ఎప్పుడూ చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రముఖ బీసీ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీల రాజకీయ సాధికారతకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన అసెంబ్లీ సమన్వయకర్తగా

### ఇరిగెల రాంపుల్లా రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజక వర్గం జనసేన పార్టీని స్థానిక ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ అసెంబ్లీ సమన్వయకర్తగా ఇరిగెల రాంపుల్లారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర జనసేన పార్టీ ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నియామకం ఖరారు చేశారు ఈ సందర్భంగా ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ గడ్డపై జనసేన పార్టీని మరింత బలోపితం చేసేందుకు తనపై నమ్మకంతో అసెంబ్లీ సమన్వయకర్త బాధ్యతలు అప్పగించిన జనసేన అని ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీని విజయ పదములో నడిపించేందుకు నాయకులు శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామన్నారు క్షేత్రస్థాయిలో పార్టీ గెలుపే లక్ష్యంగా అందరినీ కలుపుకొని సమిష్టిగా కృషి చేస్తానని పార్టీ అధిష్టానం తనపై ఉంచిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు

# ఘనంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ కాళికామాత దసరా ఉత్సవాలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవాలయంలో కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఆదివారం అమ్మవారి కలశ స్థాపనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు చంద్రశేఖర్ ఆచార్యులు అమ్మవారికి అభిషేకము చేసి, పట్టు వస్త్రాలతో అలంకరించారు, కలశస్థాపన ఉభయదారులుగా కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి యద్దనపూడి శ్రీనివాసాచార్యులు ధర్మపత్ని కనకదుర్గమ్మ, యద్దనపూడి వీరభద్రాచార్యులు ధర్మపత్ని లావణ్య, యద్దనపూడి హేమ సుందర్ ఆచార్యులు ధర్మపత్ని హిమజారాణి ఉబయదారులుగా వ్యవహరించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు తునికిపాటి కోటేశ్వరరావు ఆచార్యులు, పెద్ద సుబ్బయ్య ఆచార్యులు బాణాల గోపాలాచార్యులు, విజయ్ ఆచార్యులు, ఉపాధ్యక్షులు ముత్తలూరు సురేష్ బాబు ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి యాడికి గోపాల్ ఆచార్యులు, కోశాధికారి రామమోహన్ ఆచార్యులు, గుల్లకుంట సుబ్బయ్య ఆచార్యులు, యువజన సంఘం సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ అమ్మవారి శాలలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో ఆదివారం దసరా శరన్నవ రాత్రిఉత్సవాలు ఆదివారం నాడు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు కమిటీ బృందం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు ప్రధాన అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో కలిసస్థాపన స్వస్తి పుణ్య వాచనము గణపతి పూజ నవగ్రహ మంటపారాధన నిర్వహించారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మూల విరాట్ కు పంచామృత అభిషేకం విశేష పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ నేడు ఆదివారం నుండి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయని ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఆలయంలో కార్యక్రమాలు నిత్య పూజలు జరుగుతాయని తెలిపారు.




## మాజీ ఎమ్మెల్యే సిపిఎం ముఖ్య నేత కొడుకు మృతి. సంతాపం తెలిపిన మాజీ మంత్రి బుగ్గన.

**బేతంచెర్ల అక్టోబర్ 11 ( నంది పత్రిక ).** సిపిఎం పార్టీ కేంద్ర కమిటి మాజీ సభ్యుడు, ఉమ్మడి కర్నూలు జిల్లా ముఖ్యనేత కర్నూలు మాజీ ఎమ్ఎల్ ఎ. ఎం.ఎ.గఫూర్ కుమారుడు కిరణ్ (41) గత శుక్రవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదివారం కర్నూలు పట్టణంలోని వారి ఇంటి దగ్గరికి వెళ్లి, మాజీ ఎమ్మెల్యే గఫూర్ ను వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించడ మైనది.



# నాగంపల్లె గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

### పోరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

### ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు



**కొత్తపల్లి– నంది పత్రిక :** నాగంపల్లె గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో పోరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. పోరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సురక్షితమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నేపథ్యంలో నాగంపల్లె గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉంటుంది. ఈ ఆలోచనతో పోరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మహేష్ నాయుడు మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం ఎంతో ముఖ్యమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సురక్షితమైన తాగునీరు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ఉపయోగపడే విధంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సేవా సంస్థలు ముందుకు రావడం మంచి పరిణామమని తెలిపారు. నాగంపల్లె గ్రామంలో పోరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమంలో పత్తికొండ శ్రీధర్ రెడ్డి, నరపు రెడ్డి, సోమేశ్వర రెడ్డి, పల్లె శివందరెడ్డి, మధు కృష్ణ, నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు, మా భాష, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా ప్రారంభమైన శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### భృంగి వాహనంపై శ్రీశైల పుత్రి దుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కామేశ్వరి అమ్మవారు





**మహానంది అక్టోబర్ 11 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు భృంగి వాహనంపై శ్రీశైల పుత్రి దుర్గ అలంకారంలో శ్రీ కామేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మూలమూర్తి అయిన శ్రీ కామేశ్వరి అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి,చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డిలచే ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. వేదపండితులు రవిశంకర్ అవధాని బృందం ,రుత్వికులు,అర్చకులు ముందుగా గోపూజ,యాగశాల ప్రవేశం,గణపతి పూజ, పుణ్యాహవాచనము, అనుజ్ఞ,దీక్షాధారణ,ఋత్విక్వరుణ,అఖండ దీప స్థాపన, అగ్ని ప్రతిష్టాపన,నవదుర్గ కలశ స్థాపన పూజలు నిర్వహించారు.సాయంత్రం అలంకార మండపంలో అమ్మవారికి సహస్ర దీపాలంకరణ సేవ,మహా మంగళహారతులు,యాగశాలలో సామూహిక కుంకుమార్చన పూజలు, నిర్వహించారు. భృంగి వాహనంపై శ్రీశైల పుత్రి దుర్గ అలంకారంలో కొలువైన అమ్మవారికి వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు,పూజ కార్యక్రమం దాతలు,దేవస్థానం అధికారులు మరియు సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





### అమ్మవారి శాల లోని శ్రీ రాజరాజేశ్వరి దేవిని కాళికామాత అమ్మవారిని దర్శించుకున్న మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి గంగుల ఇందిరమ్మ

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఆర్యవైశ్య కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దసరా శరన్నవరాత్రులలో భాగంగ శ్రీ రాజా రాజేశ్వరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని మరియు ఆచారి కాలనీ దేవాలయంలోని కాళికామాత అమ్మవారిని కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి గంగుల ఇందిరమ్మ దర్శించుకున్నారు ఆదివారం నాడు అక్కడికి చేరుకున్న వారికి ఆలయాల మర్యాదలతో పలికారు ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు అమ్మవారికి, కాళికా మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం వారి ఇరువురిని కాలువలతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి , మహాలక్ష్మి అధినేత రంగేశ్వర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు వినోద్ కుమార్, సింగం వెంకటేశ్వర్ రెడ్డి గంగుల రామిరెడ్డి రాజారెడ్డి మాడిశెట్టి శ్రీనివాసులు ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## సిరివెళ్ల వైసీపీ నాయకులతో మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సమావేశం



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు రెండు రోజుల్లో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో శాసనమండలి మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సిరివెళ్ల మండల వైసీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డులకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు కానున్నాయని ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఎన్నికల్లో తెదేపాకుగట్టి పోటీ నివ్వాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, డాక్టర్ శీలం సురేంద్రనాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.



# జనసేన అసెంబ్లీ సమన్వయకర్తగా ఆలా మోహన్ రెడ్డి

### జనసేన అసెంబ్లీ సమన్వయకర్తగా ఆలా మోహన్ రెడ్డి అవకాశం కల్పించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు



**డోన్ – నంది పత్రిక** జనసేన పార్టీ తరపున డోన్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీలో అసెంబ్లీ సమన్వయకర్తగా ఆలా మోహన్ రెడ్డికి అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆలా మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు.డోన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రజా సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పవన్ కల్యాణ్‌కు, పార్టీ నాయకత్వానికి మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆలా మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ సురేఖ ప్రమాణ స్వీకారం.



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 నంది పత్రిక** ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా మైలేరి సురేఖ ఆదివారం లాంచనంగా ప్రమాన స్వీకారం చేశారు. ఆమెతో పాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, కూటమి పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ మైలేరి సురేఖ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం జనసేన పార్టీ సమన్వయ కర్త మైలరి మల్లయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ సామాన్య కార్యకర్తను అయిన నన్ను గుర్తించి నా భార్యకు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ పదవిని యిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ లకు మాకు సహకరించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, ముఖ్య నేతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రటరీ సురేష్, నరేష్, సీఐ రాము ఎస్సై వీరయ్య కూటమి నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చిన్ని కాదు....చిరుత!

**కడప డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన టీ.భవాని**

**సాఫ్ట్‌వేర్ నుంచి ఖాకీ కొలువు**

**ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యం**

**కడప అక్టోబర్ 11** : ఇంట్లో అందరూ ప్రేమగా 'చిన్ని' అని పిలుచుకునే ఆమె.. లక్ష్య సాధనలో మాత్రం చిరుత వేగంతో ముందుకు సాగారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి ప్రభుత్వ సేవల్లోకి అడుగుపెట్టి, డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తూ గ్రూప్–1లో 15వ ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎదిగిన టీ.భవాని తాజాగా కడప పోలీస్ సబ్ డివిజన్ బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ డీఎస్పీగా పనిచేస్తున్న ఆమెను ఉన్నతాధికారులు కడపకు బదిలీ చేయడంతో ఆదివారం ఉదయం డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కదిరి స్వస్థలమైన భవాని హిందూపురంలో విద్యాభ్యాసం పూర్తి చేసి కొంతకాలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేశారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో ఏపీపీఎస్సీ గ్రూప్–2 పరీక్షలో విజయం సాధించి డిప్యూటీ తహసీల్దార్‌గా నియమితులయ్యారు. కడప జిల్లాలో మూడేళ్లపాటు విధులు నిర్వహించి, ఏపీపీఎస్సీ నిర్వహించిన 2022 గ్రూప్–1 పరీక్షల్లో 15వ ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. చిన్నప్పటి నుంచి ధైర్యంగా ఉండే ఆమె.. ఆ ధైర్యాన్ని ప్రజాసేవకు వినియోగించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖలోకి అడుగుపెట్టారు.

**ప్రతి ఫిర్యాదుపై విచారణ...అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం:** బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను సహించబోమని , రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో జరిగేలా అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు. బాధ్యతలు కొత్తవి అయినప్పటికీ విధి నిర్వహణలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని భావించే వారు, తప్పుడు ఫిర్యాదులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు, తమ వాదనను అధికారులు పట్టించుకోవడం లేదని భావించే వారు నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ఫిర్యాదుదారుల వాదనతోపాటు సంబంధిత పోలీస్ అధికారుల వివరణలను కూడా పరిశీలించి వాస్తవాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని, ఎవరి మాటనో మాత్రమే నమ్మి ఏకపక్షంగా వ్యవహరించబోమని తెలిపారు. అవసరమైతే జిల్లా స్థాయి ఉన్నతాధికారులను కూడా ఆశ్రయించి న్యాయం పొందవచ్చని సూచించారు.

**పేరు చిన్ని.. లక్ష్యం పెద్దది.. విధుల్లో చిరుత వేగం! :**



విద్యలోనూ, ఉద్యోగ సాధనలోనూ పట్టుదలతో ముందుకు సాగిన డి.ఎస్.పి భవాని.. ఇప్పుడు కడపలో ప్రజల సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణ వంటి కీలక బాధ్యతలను నిర్వర్తించనున్నారు. ఏ శాఖలో పనిచేసినా బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. ప్రజలు పోలీస్ శాఖపై నమ్మకంతో నిర్భయంగా తమ సమస్యలను తెలియజేయాలని, ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టబద్ధమైన న్యాయం అందేలా కృషి చేస్తామని ఆమె ఇచ్చిన భరోసా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇంట్లో చిన్ని అయినా.. లక్ష్య సాధనలో చిరుతలా దూసుకెళ్లిన భవాని, కడప డీఎస్పీగా తన పనితీరుతో ప్రజల విశ్వాసాన్ని పొందడం ఇప్పుడు కీలకం.

## యాదావిధిగా నేడు (అక్టోబర్ 12న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాల లో ప్రజా సమస్యల పరిష్కా ర వేదిక

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్, అక్టోబర్ 11 నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంఅక్టోబర్ 12వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వ హించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వ యంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడి నట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవఎశీఘఎ.ఖజూ.న్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకో వచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కా ర ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్ర దించవచ్చని సూచించారు. క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి మిమ్మల్ని సంప్రది స్తారని అన్నారు. నడవలేని వారు, మంచానికే పరిమి తమైన వారు, తీవ్రమైన అనారో గ్యంతో బాధపడు తున్న వారిని పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలకు తీసుకు రాలవద్దని తెలిపా రు.అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియ జేయవచ్చని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కా రానికి తక్షణ చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సుజనా ఫౌండేషన్ వారాంతపు ఆరోగ్య క్లినిక్,

## పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి






**ఏడు ప్రభుత్వ పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలలో 2,500 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు**

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 11 నంది పత్రిక** పశ్చిమ, ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడం, చిన్నారుల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలను ప్రోత్సహించడం లక్ష్యంగా సుజనా ఫౌండేషన్ చేపట్టిన వారాంతపు ఆరోగ్య క్లినిక్, పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యనారాయణ (సుజనా) చౌదరి ఆదివారం ప్రారంభించారు. భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ క్లినిక్ నిర్వహించనున్నారు. సాధారణ వైద్యుల సంప్రదింపులతో పాటు సుజనా ఫౌండేషన్ మొబైల్ వైద్య వాహనం ద్వారా అందిస్తున్న సేవలు ఎన్డీయే కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. త్వరలో ప్రత్యేక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలను ప్రవేశపెట్టనున్నారు. పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని తొలుత ఎన్టీఆర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఏడు పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలలోని 2,500 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించనున్నారు. విద్యార్థుల శారీరక ఎదుగుదల, బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ), రక్త సంబంధిత ఆరోగ్యం, దంత, నేత్ర, మానసిక ఆరోగ్యంతో పాటు బాలికల ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నారు.ప్రతి విద్యార్థికి "నా ఆరోగ్య నేస్తం" అనే తెలుగు ఆరోగ్య డైరీని అందజేయనున్నారు. ఆరోగ్య పరీక్షల ఫలితాలను ఒకే చోట నమోదు చేసుకునేందుకు వీలుగా రూపొందించిన ఈ డైరీలో ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే సూచనలు కూడా ఉంటాయి. ప్రతి ఆరోగ్య అంశంపై ఐదు సులభమైన "సూపర్ టిప్స్", సమతుల ఆహారానికి మార్గదర్శకాలు, మంచి స్పర్శచెడు స్పర్శపై అవగాహన, అత్యవసర సహాయ ఫోన్ నంబర్లను పొందుపరిచారు. "ఇప్పుడు నా ఆరోగ్యం నా చేతిలో" అనే నినాదంతో పిల్లలు తమ ఆరోగ్య సంరక్షణలో చురుకైన పాత్ర పోషించేలా ఈ డైరీ ప్రోత్సహిస్తుంది.ఈ సందర్భంగాసుజనా చౌదరి మాట్లాడుతూ, చిన్నతనం నుంచే ముందస్తు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన వ్యక్తిగా ఎదగాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. సుజనా ఫౌండేషన్ బృందాన్ని అభినందించిన ఆయన, సహకారం అందించిన భాగస్వామ్య సంస్థలు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. సుజనా ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సుధా ఉపాధ్యాయుల మాట్లాడుతూ, "ఆరోగ్యంగా ఉన్న చిన్నారి చదువులోనూ మెరుగ్గా రాణించగలరు. ఈ ప్రాంతంలోని పిల్లల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఈ ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం" అని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ క్లబ్ ఆఫ్ అమరావతి (డిస్ట్రిక్ట్ 3020), మనీషా డెంటల్ కేర్, ఒరిజిన్, గార్లపాటి డెంటల్ క్లినిక్, మెరోజ్ క్లినిక్, శంకర నేత్ర చికిత్సాలయ సహకారం అందిస్తున్నాయి.సుజనా ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణం, జీవనోపాధి రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. విజన్ 2030 ద్వారా 10 లక్షల మంది జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలని ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సాంబశివరావు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, బీజేపీ నాయకులు పైలా సురేష్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ పై మార్గదర్శకాలు జారి..

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వి. ఆర్. కృష్ణ తేజ**




**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 11 నంది పత్రిక** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వి. ఆర్. కృష్ణ తేజ అధికారులకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియకు సంబంధించి ఆదివారం తాడేపల్లి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు, సూచనలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశ్చిమ గోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి (ఎఫ్‌ఏసీ), జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి వై. దోసి రెడ్డి, భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు, నరసాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రవీణ్ కుమార్, నూతనంగా నియమితులైన జిల్లా పంచాయతీ అధికారి పి. విజయ భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డి. రమణ, జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసే విధానం, అనుసరించాల్సిన నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్రంగా వివరించారు. అధికారులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేస్తూ, రిజర్వేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత రికార్డులు, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రిజర్వేషన్ల ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతోపాటు, సంబంధిత అధికారులు పరస్పర సమన్వ యంతో పనిచేయా లని, అవసరమైన సమాచారాన్ని సేకరించి ధ్రువీక రించాలని తెలి పారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటి స్తూ, ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను సజావు గా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు బాధ్యతాయుతంగా చర్యలు తీసుకో వాలని సూచించారు.

## హిమశ్రీ బోరో మృతి కేసులో కీలక ముందడుగు.

## . రైలు నుంచి పడిన తీరుపై శాస్త్రీయంగా సిమ్యులేషన్

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 11 నంది పత్రిక**అస్సాం రాష్ట్రానికి చెందిన హిమశ్రీ బోరో (21) మృతి ఇందుకు సంబంధించి రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా ఐజి రాజకుమారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి విశాఖపట్నం డిఎస్ఆర్పి కె ప్రమోద్ శ్రీకాకుళం డిఎస్పి ధనుంజయ నాయుడు, ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ డైరెక్టర్ మరియు రైల్వే అధికారుల మార్గదర్శకత్వంలో కేసు దర్యాప్తులో భాగంగా, మృతి చెందిన హిమశ్రీ బోరో కదులుతున్న రైలు నుంచి ఆమె ఏ పరిస్థితుల్లో పడిపోయి ఉండవచ్చనే అంశాన్ని పరిశీలించేందుకు శాస్త్రీయ అనుకరణ ప్రయోగం నిర్వహించారు. ఆమె మృతదేహం పలాస రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ సమీపంలో లభ్యమైన విషయం తెలిసిందే.ఈ ప్రయోగంలో రెండు మానవ నమూనాల రెండు రాళ్లను ఉపయోగించి, వివిధ పరిస్థితుల్లో అవి కదులుతున్న రైలు నుంచి పడినప్పుడు వాటి కదలికలు, పతన పథం ఎలా ఉంటాయో పరిశీలించి నమోదు చేశారు. మృతురాలి శరీర బరువుకు సుమారుగా సమానమైన బరువు ఉండేలా మానవ నమూనాలను సిద్ధం చేశారు. రాళ్ల కదలికలు, అవి పడిన పథాన్ని సులభంగా గుర్తించి పరిశీలించేందుకు వాటికి వేర్వేరు రంగుల పెయింట్‌ను పూశారు.వివిధ సాధ్యమైన పరిస్థితులను పరిశీలించేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు.బృందం 1: కదులుతున్న రైలు నుంచి మానవ నమూనాను బలవంతంగా తోసివేసినప్పుడు జరిగే పరిణామాల పరిశీలన. బృందం 2: కదులుతున్న రైలు నుంచి రాయిని బలవంతంగా తోసివేసినప్పుడు దాని కదలికలు, పతన పథాన్ని పరిశీలించడం. బృందం 3: రైలు కదలిక లేదా అకస్మాత్తుగా కలిగే కుదుపు కారణంగా రాయి పడినప్పుడు దాని పతన పథాన్ని రంగుల గుర్తుల ఆధారంగా పరిశీలించడం.బృందం 4: రైలు కదలిక, అకస్మాత్తుగా కలిగే కుదుపు లేదా ప్రమాదవశాత్తు జారిపడటం వల్ల మానవ నమూనా పడినప్పుడు సంభవించే పరిణామాలను పరిశీలించడం.ఈ ప్రయోగంలో ఫోరెన్సిక్ నిపుణుల బృందం, రైల్వే ఇంజినీర్, వైద్య నిపుణుడు, కేసు దర్యాప్తు అధికారి పాల్గొన్నారు. ఫోరెన్సిక్, రైల్వే ఇంజినీరింగ్, వైద్య మరియు దర్యాప్తు కోణాల్లో వివిధ పరిస్థితులను శాస్త్రీయంగా పరిశీలించి, సంబంధిత అంశాలను నమోదు చేయడంలో వీరి భాగస్వామ్యం కీలకంగా నిలిచింది.ఈ ప్రయోగం ప్రధాన ఉద్దేశం వివిధ పరిస్థితుల్లో ఉపయోగించిన వస్తువుల కదలికలు, అవి పడిన పథాన్ని పరిశీలించి నమోదు చేయడం. ఈ ప్రయోగంలో లభించిన పరిశీలనలను ఇతర ఆధారాలు, ఫోరెన్సిక్ నివేదికలు, దర్యాప్తులో సేకరించిన సంబంధిత సమాచారంతో సమగ్రంగా విశ్లేషించి, ఘటనకు దారితీసిన సాధ్యమైన పరిస్థితులను అంచనా వేయనున్నారు.ఈ అనుకరణ ప్రయోగాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు ( జి ఆర్ పి), శ్రీకాకుళం జిల్లా పోలీసులు సంయుక్తంగా నిర్వహించారు., ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అన్ని కోణాల్లో శాస్త్రీయంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు చేపడుతున్నారు. అనుకరణ ప్రయోగంలో లభించిన పరిశీలనలను ఇతర ఆధారాలతో సమగ్రంగా విశ్లేషించిన అనంతరమే ఘటనకు సంబంధించిన నిర్ధారణలకు రానున్నారు.





# జై భవానీ నినాదంతో విధులు నిర్వర్తించాలి..









**- అమ్మవారి సేవలో అంకితభావం.. విధుల్లో భక్తిభావం వెల్లివిరియాలి**

**- అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ దిశానిర్దేశం**

**- సెక్టార్ల వారీగా సమన్వయ శాఖల అధికారులకు విధుల కేటాయింపు**

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 11 నంది పత్రిక** పోలీస్ కమిషనర్ఎస్వీ రాజశేఖరబాబు, వీఎంసీ ధ్యానచంద్ర విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించే దసరా మహోత్సవాల సందర్భంగా అధికారులు, సిబ్బంది "జై భవానీ" నినాదంతో భక్తిశ్రద్ధలు, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. అమ్మవారి సేవలో పాల్గొనడం ఒక పవిత్రమైన అవకాశంగా భావిస్తూ దూరప్రాంతాల నుంచి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవాభావంతో విధులు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. శుక్రవారం నగరంలోని డా. బి.ఆర్.అంబేద్కర్ కళావేదికలో కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఆలయ ఈవో వీకే శీనా నాయక్, అడిషనల్ సీపీ కేజీవీ సరిత, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను తదితరులు దసరా విధుల్లో ఉండే అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గత సంవత్సరం 20 లక్షల మంది వరకు భక్తులు వచ్చారని ఈసారి 25 లక్షల వరకు భక్తులు రావచ్చని.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. దసరా మహోత్సవాల విధుల్లో నియమితులైన సెక్టార్ ఇన్‌చార్జ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతాలను ముందుగానే సందర్శించి పరిస్థితులను సమీక్షించాలని, విధుల మార్పిడి సమయంలో ముందుగానే హాజరై బాధ్యతలు స్వీకరించాలన్నారు. ప్రతి సెక్టార్‌లోని కీలక ప్రాంతాలు, సమస్యాత్మక ప్రదేశాలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే ప్రణాళికలు, భద్రత ఏర్పాట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో ఉన్న అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు వెంటనే చేరవేయాలని తెలిపారు. సామాన్య భక్తులకు ఎక్కడైనా అసౌకర్యం కలిగితే తక్షణమే స్పందించి పరిష్కరించాలని, వృద్ధులు, మహిళలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, దివ్యాంగుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యుత్, నిర్మాణాల భద్రత, తాగునీరు, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, మహిళల భద్రత, చిన్నారుల సంరక్షణ, భక్తుల రాకపోకలకు సురక్షిత మార్గాలు, లైటింగ్, సూచిక బోర్డులు, సమాచార బోర్డులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా భక్తులు గుమిగూడితే కారణాన్ని వెంటనే గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వీధి వ్యాపారుల వల్ల భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీసుల సమన్వయంతో వ్యవహరించాలన్నారు. భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఎల్లప్పుడూ ఖాళీగా ఉంచాలని, రహదారుల కూడళ్ల వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని, ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. భక్తులతో నిరంతరం మమేకమవుతూ ఆన్‌లైన్ సమాచార, అభిప్రాయ సేకరణ సదుపాయాలపై అవగాహన కల్పించాలని, ఏవైనా ప్రత్యేక సహాయ సహకారాలు అవసరమైతే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ దసరా మహోత్సవాల్లో సామాన్య భక్తుల సంతృప్తి, భద్రతే అత్యున్నత ప్రాధాన్యమని, ప్రతి భక్తునికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే తమ కర్తవ్యమని, పని దైవంతో సమానం అనే స్ఫూర్తితో అంకితభావంతో విధులు నిర్వర్తించాలని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. సమావేశంలో సెక్టార్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్న ఎవరీ నేహా బోరా?

**-దూకుడైన వైఖరి,ముక్కు సూట ప్రసంగాలు, పోరాట పటిమ?**

**-ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో పీహెచ్‌డీ?**

**-బీజేపీకి మద్దతు ఇచ్చే కుటుంబం నుంచి వచ్చి ఉద్యమాల ముఖచిత్రంగా ఎలా మారారు?**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 10వ తేదీన జరిగిన నిరసనలలో అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఏ) జాతీయ అధ్యక్షురాలు నేహాబోరాను నిర్బంధించారు.

దీంతోపాటు ఆదివారం (11వ తేదీ) కూడా ఆమె ఢిల్లీలోని ఆర్కే ఆశ్రమం సమీపంలో మరోసారి సర్‌కు వ్యతిరేకంగా, జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను కోరుతూ నిరసనకు దిగితే పోలీసులు నిర్బంధించారు.

అంతకుముందు నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూలైలో అభిజీత్ దీప్కే, సోనమ్ వాంగ్‌చుక్‌లు నిరాహార దీక్షకు దిగినప్పుడు వారితో పాటు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన వ్యక్తి నేహా బోరా. నేహా కూడా నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ విద్యార్థి సంఘం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా ఆ తర్వాత కూడా మరోసారి వార్తల్లో నిలిచారు. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోప ణలపై జరిగిన విద్యార్థుల నిరసనలో పాల్గొనడానికి ఆమె రాంచీ వెళ్లారు.

ఆ సమయంలో నేహా ముఖంపై ఎవరో సిరా చల్లారు. అయితే నా ముఖంపై సిరా చల్లినంత మాత్రాన భయపడను. ఢిల్లీలో జరిగిన ఆందోళన సమయంలో నేను పెల్లెట్ల దాడిని, లాఠీచార్జ్‌ను కూడా ఎదుర్కొన్నా అని నేహా అన్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత ఆగ్రహాన్ని సిరాతో అణచివేయవచ్చని మీరు అనుకుంటున్నారా? అని నేహా ప్రశ్నించారు.

తర్వాత నిరసన సమయంలో అరెస్ట్ చేసిన విద్యార్థులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆమె బీహార్‌కు వెళ్లారు. గత కొన్నేళ్లుగా విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా ఉన్న నేహా ఇప్పుడు దేశంలో జరుగుతున్న యువత, విద్యార్థుల ఉద్యమాలకు ముఖచిత్రమయ్యారు.

దూకుడైన వైఖరి, ముక్కుసూటి ప్రసంగాలు, పోరాట పటిమ కారణంగా నేహా బోరా ప్రస్తుతం మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమె ప్రసంగాలకు సంబంధించిన అనేక రీల్స్ వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు మరోసారి ఢిల్లీలో తన మద్దతుదారులతో కలిసి నేహా నిరసనకు దిగారు.

ప్రస్తుతం దేశంలో ప్రజా ఉద్యమాలు, వామపక్ష ఉద్య మాల తరఫున గళం వినిపించే ప్రముఖ ప్రతినిధిగా నేహా బోరా ముందుకు వస్తున్నారు. ఈసారి నేహా, ఆమె మద్దతుదారులు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

దేశంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియలో జరిగిన అవకతవకలకు జ్ఞానేశ్ కుమార్ బాధ్యుడని పలువురు ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రక్రియ కారణంగా కోట్లాది మంది తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వారు అంటున్నారు.

ఇటీవల ఆంగ్ల దినపత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తన పరిశోధనాత్మక కథనం(ఇన్వెస్టిగేటివ్ రిపోర్ట్)లో సర్ ప్రక్రియ విషయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని పేర్కొంది.

నేహా ఉత్తరాఖండ్‌కు చెందినవారు. ఢిల్లీ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తర్వాత ఢిల్లీలోని అంబేడ్కర్ యూనివర్సిటీ లో ఎంఏ చదివారు. ప్రస్తుతం ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్నారు.

ఢిల్లీ, జేఎన్‌యూలలో వామపక్ష విద్యార్థి ఉద్యమానికి ముఖచిత్రంగా ఉన్నారు నేహా. ఏఐఎస్ఏకు నాయకత్వం వహిస్తూ ఆమె యూనివర్సిటీలో చురుకుగా పనిచేస్తున్నారు. నిజానికి ఇప్పుడు ఆమె దేశంలో ఆమె ప్రజా, వామపక్ష ఉద్యమాల గళంగా కనిపిస్తున్నారు.



### -మీకు నాకు అదే తేడా?

నేహా కిందటి నెలలో ఫ్రంట్‌లైన్‌కు ఒక ఇంటర్వ్యూ ఇచ్చారు.

మీరు గాడ్సేను నమ్ముతారు, మేం భగత్ సింగ్‌ను నమ్ముతాం. ఇదే మీకు, నాకు మధ్య ఉన్న ప్రాథమిక తేడా. అందుకే మీరు (అధికారం నుంచి) వెళ్లిపోవాలి అని జంతర్ మంతర్‌లో అనేక పోస్టర్లు పెట్టారు. గాడ్సేను నమ్మే వారు ఈ దేశాన్ని పాలించకూడదు అని ప్రజలు పదేపదే చెబుతున్నారు అని నేహా ఆ ఇంటర్వ్యూలో చెప్పారు.

ఈ నిరసనలు ప్రస్తుత అధికార వ్యవస్థ నుంచి దేశ యువత ఏం కోరుకోవడం లేదో చూపించాయని భావిస్తున్నా. ఫాసిస్టుల నుంచి కూడా జవాబు దారీతనం కోరవచ్చనే విషయాన్ని మించి, ఈ ఉద్యమం మనందరికీ ఎన్నో పాఠాలు నేర్పిందని అను కుంటున్నా. అందుకే నేను నిరాహార దీక్ష నుంచి తిరిగి వచ్చి మైక్‌లో మాట్లాడుతున్నప్పుడు, యువత ఈ భావనను గుర్తుంచుకోవాలని చెప్పా. ఒకరికి వ్యతి రేకంగా మరొకరు కాకుండా, ఒకరి కోసం మరొకరు పోరాడాలనే భావనను గుర్తుంచుకోవాలి అని నేహా ఆ ఇంటర్వ్యూలో చెప్పారు.

### -కుటుంబంలో సైద్ధాంతిక విభేదాలు

నేహా బీజేపీకి మద్దతు ఇచ్చే కుటుంబం నుంచి వచ్చారు.

నా కుటుంబంలోనే బీజేపీకి గట్టి మద్దతుదారులు ఉన్నారు. మా ఇంట్లో చాలా విభేదాలు ఉన్నాయి. నేను ఢిల్లీకి వచ్చి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొం టున్నప్పటినుంచి మా ఇంట్లో ఈ విభేదాలు కొనసాగు తున్నాయి అని నేహా ఆ ఇంటర్వ్యూలో చెప్పారు.

కొన్నిసార్లు పరిస్థితి చాలా ఉద్రిక్తంగా మారుతుంది. ఆర్థికంగా, నా జీవితానికి సంబంధించి నిర్ణయాలు నేనే తీసుకునేంత స్వేచ్ఛ నాకు చాలావరకు ఉందను కుంటున్నాను. డిగ్రీ రెండో లేదా మూడో ఏడాది నుంచే నాకు ఈ స్వేచ్ఛ లభించింది. ఎందుకంటే అది నా జీవితంలో ఒక కీలక మలుపు అని నేహా చెప్పారు.

నీట్ పేపర్ల లీకేజీపై జంతర్ మంతర్ వద్ద జరిగిన ఉద్యమం గురించి బీబీసీతో మాట్లాడిన నేహా ఈ ఉద్యమాన్ని ఏ ఒక్క వర్గం లేదా కేటగిరీలోనూ పెట్టలే మని అది చూపించిందని అన్నారు. అదే ఈ ఉద్యమ బలమని, అది ఇలాగే కొనసాగాలని ఆమె పేర్కొ న్నారు.

జంతర్ మంతర్ ఉద్యమ సమయంలో చాలామంది తమ తల్లులు నిరసనకు వెళ్లండి అని చెప్పారని అన్నారు. ఇంకొందరు నిరసనకు రావాలనే ఉద్దేశంతో పాఠశాలకు వెళ్లలేదని చెప్పారు. ద్వేషం కోసం శిక్షణ పొందినట్లుగా మారిన దేశంలో ప్రజలు ఇప్పుడు ఒకరి చేతిని మరొకరు పట్టుకోవడం నేర్చుకున్నా రనడానికి ఇది ఒక సంకేతం అని ఆమె చెప్పారు.

బీజేపీకి మద్దతు ఇచ్చే పేరెంట్స్ ,గ్రాండ్ పేరెంట్స్ కూడా నిరసన సమయంలో తన దగ్గరకు వచ్చారని, కొందరు కన్నీళ్లు పెట్టుకుని విద్యార్థుల పరిస్థితికి క్షమాపణలు చెప్పారని నేహా తెలిపారు.

ఫ్రంట్‌లైన్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నేహా తన కుటుంబాన్ని ఉదాహరణగా చెబుతూ, బీజేపీకి మద్దతు ఇచ్చే తన తల్లి పోలీసుల చర్యలను చూసిన తర్వాత నిరసనకారుల ప్రయత్నాలను ప్రశంసించారని అన్నారు. ఇలాంటి మార్పులు ఉద్యమానికి విస్తృతమైన సామాజిక ప్రభావాన్ని తీసుకొచ్చాయని ఆమె చెప్పారు.

### -సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేతో పోలిక

ఇటీవల సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన చర్చ జరిగింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేతో నేహా బోరాను పోలుస్తూ, ఎవరు ఎక్కువ పరిణితి కలిగినవారు అనే విషయంపై కొందరు చర్చించుకున్నారు.

అభిజీత్ దీప్కే కంటే నేహా బోరా ఎక్కువ ప్రతిభావంతురాలని మీరు గుర్తిస్తే అదే పరిణితి. ఆమె జెన్ జీకి నిజమైన ఐకాన్, ఆమె స్వాగ్ అద్భుతంగా ఉంది" ఒక ఎక్స్ యూజర్ నేహా బోరా ఫొటోను పోస్ట్ చేశారు. ఈ పోస్టును రీపోస్ట్ చేస్తూ అభిజీత్ నేను ఏకీభవిస్తున్నా అన్నారు.

ఆ తర్వాత కొద్దిసేపటికే నేహా ఎక్స్‌లో పోలిక కాదు, ఐక్యత. దీనికి వ్యతిరేకంగా మనం కలిసి పోరాడు తున్నాం అని రాశారు. దీనికి అభిజీత్ సమాధానంగా ఇంక్విలాబ్ జిందాబాద్ అని రాశారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి మంటలు- అత్యవసర ల్యాండింగ్!

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానానికి మంటలు చెలరేగడంతో కలకలం రేగింది. విమానంలో మంటలు గుర్తించడంతో అప్రమత్తమైన అధికారులు అత్యవసర చర్యలు చేపట్టినట్లు సమాచారం. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేసినట్లు తెలుస్తోంది.

### -అప్రమత్తమైన విమానాశ్రయ అధికారులు

విమానంలో మంటలు చెలరేగినట్లు సమాచారం అందడంతో విమానాశ్రయ అధికారులు అప్రమత్త మయ్యారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొ నేందుకు అగ్నిమాపక సిబ్బంది, ఇతర భద్రతా బృందాలు సిద్ధమయ్యాయి. విమానాన్ని సురక్షితంగా ల్యాండింగ్ చేయడం, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడటంపై అధికారులు దృష్టి సారించారు.



### -ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

విమానంలో మంటలు చెలరేగడానికి గల కారణాలు, విమానం ఏ సంస్థకు చెందినది, అందులో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారు, ఎవరికైనా గాయాల య్యాయా అనే వివరాలు అధికారికంగా నిర్ధారిం చాల్సి ఉంది. ఘటనకు సంబంధించి విమానాశ్రయ అధికారులు చేపట్టిన చర్యలు, తదుపరి పరిణా మాలపై స్పష్టత రావాల్సి ఉంది.

# తోపుచర్ల కనకదుర్గ ఆలయంలో ఘనంగా నవరాత్రి పూజలు ప్రారంభం

మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో ఆదివారం నవరాత్రి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభ మయ్యాయి. గ్రామ సర్పంచ్ నన్నెబోయిన పార్వతి రమేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది. రాబోయే దసరా పండుగ వరకు ప్రతిరోజూ ఆలయంలో నవరాత్రి పూజలు నిర్వ హించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.



## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కృషితో పాలకొల్లులో 365 మంది దివ్యాంగులకు రూ.1.10 కోట్ల విలువైన సహాయక ఉపకరణాల పంపిణీ

**సీఎస్ఆర్ నిధులతో 530 ఉపకరణాల ఉచిత పంపిణీ**

**మంగళవారం పాలకొల్లు మార్కెట్ యార్డులో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా పంపిణీ**



**పాలకొల్లు బ్యూరో చీఫ్ అక్టోబర్ 11 నంది పత్రిక** దివ్యాంగులకు అండగా నిలిచి, వారు ఆత్మగౌరవంతో స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన సహాయక ఉపకరణాలను అందించాలనే లక్ష్యంతో పాలకొల్లులో భారీ స్థాయిలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తన మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఎస్ ఏ ఐ ఎల్) సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.1.10 కోట్లను మంజూరు చేయించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం పాలకొల్లు మార్కెట్ యార్డులో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు సహాయక ఉపకరణాలను పంపిణీ చేయనున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 2019 తర్వాత ఈ తరహాలో పెద్ద ఎత్తున దివ్యాంగులకు సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ శిబిరం ద్వారా పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన 365 మంది దివ్యాంగులకు సుమారు రూ.1.10 కోట్ల విలువైన 530 సహాయక ఉపకరణాలను పూర్తిగా ఉచితంగా అందించనున్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన దివ్యాంగులకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది. మొత్తం లబ్ధిదారుల్లో 253 మంది పురుషులు, 112 మంది మహిళలు ఉండగా, 250 మందికి పైగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఉన్నారు. లబ్ధిదారుల్లో అతి చిన్న వయస్కుడు మూడేళ్ల బాలుడు కాగా, అత్యధిక వయస్కుడు 87 ఏళ్ల వృద్ధుడు కావడం ఈ కార్యక్రమం అన్ని వయసుల దివ్యాంగులకు అండగా నిలుస్తోందని తెలియజేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా 148 బ్యాటరీతో నడిచే మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు, 172 డిజిటల్ వినికిడి యంత్రాలు, 75 వీల్‌చైర్లు, 25 చేతితో నడిపే ట్రైసైకిళ్లు, 82 నడక సహాయక పరికరాలు సహా మొత్తం 530 ఉపకరణాలను పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారుకు సగటున సుమారు రూ.30,000 విలువైన సహాయం ఉచితంగా అందనుంది. ఈ ఉపకరణాలు దివ్యాంగులు తమ రోజువారీ పనులను సులభంగా చేసుకోవడానికి, ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించడానికి ఎంతగానో ఉపయోగపడనున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లాభాపేక్ష రహిత సంస్థ ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( ఏ ఎల్ ఐ ఎం సి ఓ) ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు 2025 జూలై 20న పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో అంచనా శిబిరాన్ని నిర్వహించారు. ఆ శిబిరంలో గుర్తించిన అర్హులకు ఇప్పుడు సహాయక ఉపకరణాలను అందించనున్నారు. దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాలను ఉచితంగా అందించడం ద్వారా వారి జీవితాల్లో మరింత స్వావలంబన, ఆత్మవిశ్వాసం నింపాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కృషితో ఎస్ఏఐఎల్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ సహాయం అందుబాటులోకి రావడం పాలకొల్లు నియోజకవర్గంలోని దివ్యాంగులకు ప్రయోజనం చేకూర్చనుంది

## దసరా శరన్నవరాత్రుల వేడుకలకు వచ్చే భక్తులకు త్రాగు నీటి సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 11 నంది పత్రిక** విజయవాడలో అమ్మవారి దసరా శరన్నవరాత్రుల వేడుకలు ఆదివారం ప్రారంభమైన నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయం నిర్వహణ సభ్యుల విన్నతి మేరకు యుద్ధ ప్రాతిపదికన నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగా ప్రజల కోసం ప్రత్యేక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి, క్యూ లైన్లలో వేచి ఉన్న ప్రతి ఒక్కరికి కూడా తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని , భక్తులు అడిగే వరకు వేచి ఉండకుండా ముందుగానే నీటిని అందిస్తున్నామని. ఇందుకోసం అవసరమైన ప్రాంతాల్లో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసి, వాటిలో ఎల్లప్పుడూ తగినంత తాగునీటి నిల్వలు ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని. నీటి నిల్వలు పూర్తిగా అయిపోయిన తర్వాత కాకుండా ముందుగానే తిరిగి నింపుతూ, తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పండుగ వేడుకల సందర్భంగా పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. భక్తులు రాకపోకలు సాగించే రహదారులు, క్యూ లైన్లు, స్టాక్ పాయింట్ల పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని అన్నారు. నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లను నిరంతరం శుభ్రపరుస్తూ, వాటి నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకుంటున్నామని అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఉచితంగా ఏర్పాటు చేసిన సామాను, పాదరక్షల భద్రపరిచే కేంద్రాల వద్ద కూడా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ , భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# బిజినెస్

## కంటి చూపుతో చెల్లింపులు



షాపింగ్ చేసినప్పుడు జేబులోంచి నగదు లేదా ఫోన్ లేదా డెబిట్/క్రెడిట్ కార్డు బయటికి తీయాల్సిన అవసరం లేకుండా కంటి చూపుతో చెల్లించవచ్చిక. ఇందుకోసం తయారు చేసిన ఏఐ ఆధారిత కళ్లద్దాలను ముకేశ్ అంబానీకి చెందిన జియో..'ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2026'లో ప్రదర్శించింది. ఈ జియో ఏఐ గ్లాసెస్ ధరించి క్యూఆర్ కోడ్ వైపు చూసి మౌఖిక ఆదేశమిస్తే చాలు చెల్లింపు పూర్తవుతుంది. యూపీఐలో సర్కిల్స్ ఫీచర్స్ ద్వారా ఈ పద్ధతిలో ఒకసారి రూ.5,000 వరకు, నెలలో మొత్తం రూ.15,000 వరకు చెల్లింపులు జరిపే వీలుంటుంది. అంతేకాదు, ఈ కళ్లద్దాల్లోని ఏఐ వాయిస్ అసిస్టెంట్ ఫీచర్ పలు భారతీయ భాషలను వినియోగదారుకు కావాల్సిన భాషలోకి అనువదించగలదు.

## 'టీవీఎస్‌లో ఇంటిపోరు!




టాటా ట్రస్టులు, టాటా సన్స్ బోర్డు మధ్య జరుగుతున్న నాయకత్వ పోరులో నోయల్ టాటాతో విబేధిస్తున్న వేణు శ్రీనివాసన్‌కు మరోపక్క ఇంటిపోరు కూడా మొదలైంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ కంపెనీ టీవీఎస్ మోటార్, దాని హోల్డింగ్ కంపెనీ టీవీఎస్ హోల్డింగ్స్ లిమిటెడ్ గౌరవ చైర్మన్ అయిన వేణు శ్రీనివాసన్ పిల్లల మధ్య యాజమాన్య హక్కులు, వారసత్వ ఏర్పాట్లకు సంబంధించి తీవ్ర విబేధాలు వెలుగుచూశాయి. వేణు శ్రీనివాసన్ భార్య, ట్రాక్టర్స్ అండ్ ఫామ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టాఫే) చైర్మన్ మల్లికా శ్రీనివాసన్.. ఈ సమస్యను సామరస్యంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించుకోవాలని తన పిల్లలను కోరుతున్నట్లు తెలిసింది. శ్రీనివాసన్ దంపతుల కుమారుడైన సుదర్శన్ వేణు ప్రస్తుతం టీవీఎస్ మోటార్ కంపెనీ చైర్మన్, ఎండీగా ఉన్నా రు. టీవీఎస్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కూ ఎండీగా వ్యవహరిస్తున్నారు. ఇక కుమార్తె లక్ష్మీ వేణు టీవీఎస్ హోల్డింగ్స్ ఎండీ, సుందరం క్లేటాన్ ఎండీ, టాఫే వైస్ చైర్మన్‌గా ఉన్నారు.

**-2025 ఏప్రిల్ నుంచే మొదలు..**

2025 ఏప్రిల్‌లో టీవీఎస్ హోల్డింగ్స్ ట్రస్టుల నిర్మాణం ద్వారా సుదర్శన్ వేణును కంపెనీలో మెజారిటీ లబ్ధిదారుగా ప్రకటించింది. దాంతో లక్ష్మీ వేణు కంపెనీలో సమాన హక్కులు కోరడంతో ఇద్దరి మధ్య విబేధాలు మొదలయ్యాయి. అలాగే, కుటుంబ సంపదను కూడా సమానంగా పంచాలని, ఈ విషయంపై చర్చించాలని ఆమె చాలా కాలంగా కోరుతున్నట్లు తెలిసింది. టీవీఎస్ హోల్డింగ్స్ వార్షిక నివేదిక ప్రకారం.. కంపెనీలో 74.5 శాతం వాటాను కుటుంబ సభ్యులు/ప్రమోటర్లు కలిగి ఉన్నారు. అందులో 66.55 శాతం వాటాను వేణు శ్రీనివాసన్.. టీవీఎస్ ట్రస్టుల ద్వారా కలిగి ఉన్నారు.

**-2024 మార్చిలో ఎంఓయూ**

వ్యాపారాల సెటిల్‌మెంట్‌కు సంబంధించి 2024 మార్చిలో కుటుంబసభ్యుల మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. అయితే, ఇది ఆయా వ్యాపా రాల్లో టీవీఎస్ బ్రాండ్‌ను ఉపయోగించుకోవడం, నాన్-కంపీట్ (ఒకరితో మరొ కరు పోటీపడవద్దన్న) ఒప్పందం మాత్రమేననీ.. ఆస్తుల పంపకానికి సంబం ధించినది కాదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆస్తుల పంపకంపై ఈ కుటుం బం ఇంకా ఒప్పందానికి రావాల్సి ఉందన్నారు.

**-గ్రూప్ నేపథ్యమిదీ..**

టీవీ సుందరమ్ అయ్యంగార్ 1911లో టీవీఎస్ గ్రూప్‌ను ప్రారంభించారు. దక్షిణ భారతంలోని అతిపెద్ద కుటుంబ వ్యాపారాల్లో ఒకటైన టీవీఎస్ గ్రూప్ వ్యాపారాలను ప్రస్తుతం మూడు, నాలుగోతరం కుటుంబ సభ్యులు నడుపు తున్నారు. వ్యాపారాల పంపకాల్లో భాగంగా మూడో తరానికి చెందిన వేణు శ్రీనివాసన్‌కు టీవీఎస్ మోటార్, సుందరం క్లేటాన్ లభించాయి. శ్రీనివాసన్ ఈ వ్యాపా రాల పగ్గాలను ఇప్పటికే పిల్లలకు అప్పగించి గౌరవ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

## 'సత్య'లో దసరా, దీపావళి ఆఫర్లు




రానున్న దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని అక్షయ వృక్షం పేరిట స్క్రాచ్ కార్డ్ ద్వారా రూ.2 కోట్ల విలువైన బహుమతులను గెలుచుకునే అవకాశాన్ని సత్య ఎలక్ష?ట్రనిక్స్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని సత్య షోరూమ్స్‌ల్లో రూ.5,000కు పైబడి ఉత్పత్తు లు కొనుగోలు చేసిన వినియోగదారులకు ఈ స్క్రాచ్ కార్డ్ ఆఫర్ అందుబాటులో ఉంటుందని సంస్థ ఎండీ జెన్సన్ శామ్యూల్ తెలిపారు. ఈ బహుమతుల్లో నెక్ బ్యాండ్స్, ఎయిర్‌బడ్స్ సహా డైమెండ్ నెకట?సలు, బంగా రు కాయిన్స్ ఉన్నాయని వివరించారు. నవంబరు 20వ తేదీ వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని శామ్యూల్ వెల్లడించారు. అలాగే ఫెస్టివల్ ఆఫర్ల కింద రూ.50,000 వరకు క్యాష్‌బ్యాక్ సహా ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులపై క్యాష్ బ్యాక్ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని శామ్యూల్ తెలిపారు.

## అచ్చం నాలాగే ఆలోచిస్తున్నాడు: వైభవ్ సూర్యవంశీపై సెహ్వాగ్ ప్రశంసలు



టీమిండియా యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీపై భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్ ప్రశంసల వర్షం కురిపించాడు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడాలనే ఆలోచనా విధానం అచ్చం తనలాగే ఉందని, 15 ఏళ్ల వైభవ్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యుత్తమ ఫామ్‌లో (ప్రైమ్‌లో) ఉన్నాడని సెహ్వాగ్ అభిప్రాయపడ్డారు. శనివారం ఢిల్లీలో జరిగిన పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వార్షిక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."సూర్యవంశీ ఇప్పుడు ప్రైమ్‌లో ఉన్నాడు. మొదటి బంతి నుంచే బాదాలనే ఆలోచన నాలాగే ఉంది. అతడికి ఎప్పుడు అవకాశం వస్తుంది, భారత్ తరఫున ఎన్ని మ్యాచ్‌లు ఆడతాడన్నదే ఇప్పుడు ముఖ్యం" అని సెహ్వాగ్ పేర్కొన్నాడు. జట్టు ఎంపికలో వయసు కంటే ప్రదర్శనకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశాడు. "అండర్-19 వంటి విభాగాల్లో వయసు చూడాలి. కానీ ఐపీఎల్ లేదా టీమ్ ఇండియాలోకి వచ్చాక ప్రదర్శనే ప్రధానం. 38 ఏళ్ల విరాట్ కోహ్లీ ఆడుతున్నప్పుడు, 15 ఏళ్ల వైభవ్ కూడా ఆడగలడు" అని సెహ్వాగ్ వివరించారు.ఇప్పటివరకు 8 టీ20 మ్యాచ్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశీ, 186 స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు సాధించాడు. అయితే, భారత జట్టులో ఓపెనింగ్ స్థానాలకు సంజూ శాంసన్, అభిషేక్ శర్మల నుంచి గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో యువ ఆటగాళ్లు ఓపికతో ఉండాలని మాజీ ఆల్‌రౌండర్ రాబిన్ సింగ్ సూచించారు. ఇదే కార్యక్రమంలో సెహ్వాగ్ మాట్లాడుతూ.. వన్డేల్లో రెండో డబుల్ సెంచరీ సాధించిన శుభమన్ గిల్‌ను అభినందించాడు. అలాగే, 2027 వన్డే ప్రపంచకప్‌లో జస్‌ప్రీత్ బుమ్రా వంటి పదునైన బౌలింగ్ దళం ఉంటే భారత్ కప్ గెలవడం సులభమని జోస్యం చెప్పారు.

## వందేళ్ల బంధానికి గుర్తుగా.. భారత్‌తో సిరీస్‌కు కివీస్ ప్రత్యేక జెర్సీ




భారత్, న్యూజిలాండ్ దేశాల మధ్య క్రీడా సంబంధాలు ప్రారంభమై 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కివీస్ జట్టు ఒక ప్రత్యేకమైన జెర్సీతో మైదానంలోకి దిగనుంది. త్వరలో భారత్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లో న్యూజిలాండ్ ఆటగాళ్లు ఈ పరిమిత ఎడిషన్ జెర్సీని ధరించనున్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధం, సాంస్కృతిక సంబంధం, పరస్పర గౌరవాన్ని చాటిచెప్పేలా ఈ జెర్సీని రూపొందించారు. దీనికి 'కోటహితాంగ వన్డే షర్ట్' అని పేరు పెట్టారు. అక్టోబర్ 22 నుంచి ఈ సిరీస్ ప్రారంభం అవుతుంది.ఈ జెర్సీ డిజైన్‌ను మయోరీ కళాకారుడు బెన్ థామసన్, భారత సంతతికి చెందిన కళాకారులు శివ్ నారందాస్, జై పంఛా కలిసి రూపొందించారు. మయోరీ, భారతీయ కళా సంప్రదాయాలను అద్భుతంగా మేళవించి, ఇరు దేశాల చారిత్రక బంధాన్ని ప్రతిబింబించేలా దీనిని తీర్చిదిద్దారు. మయోరీ సంస్కృతికి చెందిన 'కోవైవై' నమూనాలతో పాటు, భారత జాతీయ పుష్పమైన కమలం, భారతీయ వాస్తుశిల్పంలోని 'ఓగీ' నమూనా, 'మండల' ఆర్ట్‌ను ఈ జెర్సీలో పొందుపరిచారు. ఈ సందర్భంగా న్యూజిలాండ్ క్రికెట్ (ఎన్‌జడ్‌సీ) చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ గ్లెన్ క్రిప్లీ మాట్లాడుతూ.. ఈ డిజైన్ తమను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. "వేర్వేరు సంస్కృతులను క్రీడలు ఏకం చేస్తాయని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. ఈ జెర్సీ భారత్, న్యూజిలాండ్ అభిమానులకు ఒక అపురూప జ్ఞాపకంగా నిలిచిపోతుందని ఆశిస్తున్నాం" అని ఆయన అన్నారు. ఐక్యత (కోటహితాంగ) అనేదే ఈ డిజైన్‌కు మార్గనిర్దేశం చేసిందని కళాకారుడు బెన్ థామసన్ వివరించారు. అభిమానులు ఈ జెర్సీని గర్వంగా ధరిస్తారని ఆశిస్తున్నానని మరో కళాకారుడు శివ్ నారందాస్ పేర్కొన్నారు.

# స్పోర్ట్స్

## భారత్‌తో వన్డే సిరీస్‌కు న్యూజిలాండ్ జట్టు ప్రకటన.. ఫెర్గూసన్ రీఎంట్రీ



భారత్‌తో త్వరలో జరగనున్న 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం న్యూజిలాండ్ క్రికెట్ (ఎన్‌జడ్‌సీ) తమ జట్టును ప్రకటించింది. ఈ సిరీస్‌కు వైట్-బాల్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ నాయకత్వం వహించనున్నాడు. స్టార్ పేసర్ లాకీ ఫెర్గూసన్, ఫిన్ అలెన్, టిమ్ సైఫర్ట్ చాలాకాలం తర్వాత తిరిగి వన్డే జట్టులోకి రావడం విశేషం. గాయం కారణంగా గత టీ20 సిరీస్‌కు దూరమైన యువ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర కోలుకుని, తొలి మూడు మ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చాడు. నవంబర్ 4న ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ ఏడాది జనవరిలో భారత్ గడ్డపై చారిత్రక వన్డే సిరీస్ (2-1) గెలిచిన కివీస్, అదే జోరును సొంతగడ్డపై కొనసాగించాలని భావిస్తోంది. అయితే, ఈ సిరీస్ తర్వాత భారత్‌తోనే టెస్ట్ సిరీస్ ఉన్న నేపథ్యంలో, ఆటగాళ్లపై భారం తగ్గించేందుకు కివీస్ బోర్డు ఓ ప్రయోగాత్మక నిర్ణయం తీసుకుంది. సిరీస్‌లోని తొలి మూడు వన్డేలకు ఒక జట్టును, చివరి రెండు వన్డేలకు మరో జట్టును ఎంపిక చేసింది. తొలి మూడు మ్యాచ్‌ల తర్వాత కొంత మంది ఆటగాళ్లు టెస్ట్ సిరీస్ సన్నాహకాల కోసం వెల్లింగ్‌టన్‌కు వెళ్తారని, వారి స్థానంలో మరో ఏడుగురు ఆటగాళ్లు జట్టుతో చేరతారని హెడ్ కోచ్ రాబ్ వాల్టర్ తెలిపాడు. "భారత్ వంటి బలమైన జట్టుతో ఆడటం మాకు పెద్ద సవాల్. ఏడాది దూరంలో ఉన్న వన్డే ప్రపంచకప్‌కు ఈ సిరీస్ సన్నాహకంగా ఉపయోగపడుతుంది. ఫెర్గూసన్, అలెన్ వంటి మ్యాచ్ విన్నర్లు తిరిగి రావడం జట్టుకు బలం చేకూరుస్తుంది" అని అన్నాడు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com